# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 6, మార్చి 2024 | 16 పేజీలు


## ఎత్తు పెరుగుతున్న మహిమ గల శ్రీస్వయంభు శివలింగం

శివలింగం పైభాగం నుంచి గంగమ్మ తల్లి

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న మేళ్లచెరువు శివపార్వతులు

9లో...



# ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ఫోకస్

- ఈ నెల 11న ప్రారంభించేందుకు చర్యలు
- మొదటి విడతగా నియోజకవర్గానికి రూ.3,500ల ఇండ్లు

విధివిధానాలను ఖరారు చేయనున్న ప్రభుత్వం



**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయం ఆసన్నం అవుతుండడంతో ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కూడా ఈ నెల 11న ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. విధివిధానాలను కూడా పథకం ప్రారంభంలోపు ప్రభుత్వం ఖరారు చేయనుంది. మొదటి విడుతగా ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500ల ఇండ్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దశల వారీగా పథకాన్ని అమలు చేసి అర్హులైన పేదలందరికి ఇండ్లు మంజూరు చేసేలా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు సహాయం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

వివరాలు 2లో..





## అడుగంటిన భూగర్భ జలాలతో ఎండుతున్న వరి పైర్లు

పొట్ట దశలో జీవాలకు మేతగా మారిన పొలాలు

**రాజాపేట ప్రభాతవార్త:** భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఈ దృశ్యాలు రాజాపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలో దర్శనమిస్తున్నాయి. వేసవి కంటే ముందే ఎండలు మండిపోవడం గత వర్షాకాలం సరైన వర్షాలు లేకపోవడం కారణంగా వరిపైర్లతోపాటు ఇతర పంటలు కూడా ఎండిపోతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట పొలాలు ఎండిపోవడం అనే విషయం గత కొన్ని సంవత్సరాలుగా లేకపోగా తిరిగి ఆ పరిస్థితి రావడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ సరఫరా కూడా ఏ సమయం ఉంటుందో తెలియడం లేదని బాధిత రైతులు చెబుతున్నారు. 2వ పేజీలో...

## లోక్ సభ ఎన్నికల్లో వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణ

అర్హులైన వృద్ధులు సద్వినియోగం చేసుకునే అవకాశం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు

2లో...

## ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు

సమీక్షా సమావేశంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వీ

2లో...





## పెరిగిన ఎండ తీవ్రత

ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు

**చండూరు రూరల్, 5మార్చి, ప్రభాతవార్త:** చండూరు మండలంలో ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత పెరిగిపోయింది. మండలంలోని ప్రజలు ఎండకు బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఎప్రిల్ నెల రాకముందే ఎండ తీవ్రత ఉష్ణోగ్రత పెరిగిపోయింది. ప్రజలు బయటకు వెళ్లలేక ఇంట్లోనే ఫ్యాన్లు, కూలర్ల మోత మోగిస్తున్నారు. రానున్న రోజుల్లో ప్రజలు బయటికి వెళ్లాలంటే బయపడిపోతున్నారు. ఇంటికే పరిమితమై ఇంట్లోనే ఉంటున్నారు. ముందుముందు బయటికి వెళ్లాలంటూ కూలీలు చాలా ఇబ్బంది పడతామేమోనని, ఎండ తీవ్రతను తట్టుకుంటామా అని ఆంధోళన చెందుతున్నారు. కానీ పూట గడవాలంటే తప్పని పరిస్థితి. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో ఎండలు ముదురుతున్నాయి. ఎప్రిల్ నెలకు ముందే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. విపరీత ఎండల తాకిడికి మండల ప్రజలు అల్లాడిపోతున్నారు.

2లో..

# ఇందిరమ్మ ఇండ్ల పథక అమలుపై ఫోకస్

మొదటి పేజీ తరువాయి

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని గూడు లేని నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు, ఇంటి నిర్మాణానికి మంజూరు చేయనుంది. స్థలం లేని నిరుపేదలకు స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించి పథకాన్ని ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుంది. ఏఏ దశల్లో నిధులను విడుదల చేయాలో విధి విధానాలు ఖరారు చేయనుంది. నిధులను సక్రమంగా వినియోగించుకునేలా మార్గదర్శకాలను సిద్ధం చేయనుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 4 నియోజకవర్గాలు, నల్లగొండ జిల్లాలో 6 నియోజకవర్గాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2 నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి మొదటి విడతగా 3,500ల ఇండ్లు మంజూరు చేసేందుకు అర్హులైన పేదలందరికి పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకాన్ని ఎంతో మంది అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు రాకపోవడంతో అసంతృప్తికి లోనయ్యారు. ఇండ్ల కేటాయింపులో రాజకీయ ఒత్తిడిలు లాటరీ పద్ధతిని అవలంభించడంతో అర్హులు సైతం ఇండ్లు రాక నష్టపోయారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు కూడా పూర్తి స్థాయిలో నిర్మించకపోవడం, సరిపడా సౌకర్యాలు కల్పించకపోవడంతో అర్హులైన వారు నిరాశచెందారు. అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని సీపీయం, సీపీఐ, తదితర రాజకీయ పక్షాలు ఆందోళన కూడా చేపట్టారు. అయినప్పటికి అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అందకపోవడంతో నిరాశచెందారు. ఇండ్ల నిర్మాణంలో నాణ్యతకు తిలోధకాలు ఇవ్వడంతో పలు చోట్ల ఇండ్లు దెబ్బతిన్న సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపత్యంలో ప్రభుత్వం మారడంతో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పథకం అటకెక్కింది. నిర్మాణానికి నోచుకున్న పలు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ప్రారంబోత్స వానికి నోచుకోలేదు. నిరూపయోగంగా ఉంటున్నాయి. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ డబుల్‌బెడ్‌రూం ఇండ్ల స్థానంలో తిరిగి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే విధి విధానాలను రూపొందిస్తుంది. ఈ నెల 11న పథకాన్ని ప్రారంభించిన అనంతరం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రారంబించనున్నారు. ప్రక్రియను ఎలా ప్రారంభించాలో విధి విధానాలను ఖరారు చేసిన తరువాతే కార్యరూపం దాల్చనున్నారు. ఏళ్ళతరబడి ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న వారు గ్రామీణ ప్రాంతాల్లో వేల సంఖ్యలో ఉన్నారు. రెక్కాడితే కానీ, డొక్కాడని కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. దారిద్ర్యరేఖకు దిగువన ఎంతోమంది ఉన్నారు. వారంతా ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు సమర్ధవంతంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని కూడా పకడ్బందీగా అమలు చేసి అర్హులకు అందజేస్తుందనే సమ్మకంతో ప్రజలు ఉన్నారు. సొంతింటి కల నెరవేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పథకాన్ని ప్రారంభించి అర్హులందరికి ఇండ్లు మంజూరు చేసి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్ళేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుంది. ఏదిఏమైనప్పటికి లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను గెలుచుకునేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుంది. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసి అర్హులైన నిరుపేదలందరికి పథకాన్ని వర్తింపజేయనుంది.

## అడుగంటిన భూగర్భ జలాలతో ఎండుతున్న వరి పైర్లు

మొదటి పేజీ తరువాయి



రాజాపేటకు చెందిన రైతు జెన్నే సిద్ధులు తనకు మూడెకరాలు ఉండగా మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. మొత్తం ఐదు ఎకరాలలో 4 ఎకరాలు వరి పంటను సేద్యం చేయగా, అందులో ఒకటిన్నర ఎకరం వరి పంట ఎండిపోయిందని, మరో రెండున్నర ఎకరాలు కోత దశకు వచ్చేసరికి ఏ విధంగా ఉంటుందోనని అనుమానం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం వరి పంట పొట్టదశకు చేరుకుందన్నారు. అదేవిధంగా మరికొందరు రైతులు రేగు రాములు అరా ఎకరం, కుమ్మరి లక్ష్మణ్ 2 1/2 ఎకరాలు, కుమ్మరి నాగరాజు రెండున్నర ఎకరాలు, కర్రే గణేష్ రెండెకరాలు వరి పంట ఎండిపోయిందని తెలిపారు. దీంతో వరి పంట జీవాలు మేపే విధంగా తయారైందని, తప్పని పరిస్థితుల్లో ఎండిన వరి పంటను జీవాలు మేపుతున్నట్లు బాధిత రైతులు చెప్పారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడం విద్యుత్ సరఫరా అంతరాయంతో తమ పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆరోపించారు. వేల రూపాయల పెట్టుబడి ఆరుగాలం శ్రమించి ఇంటికి సిరులు కురిపించేందుకు పంట వస్తుందని భావించిన వరి పంట ఎండిపోవడంతో తాము అప్పుల పాలు కానున్నామని, ఆశలు అడియాసలు కానున్నాయని రైతులు అన్నారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏఈని వివరణ కోరగా ఉదయం 5 గంటల నుండి 9 గంటల వరకు మాత్రే విద్యుత్ సరఫరా వ్యవసాయినిక నిలిపివస్తున్నట్లు, మిగిలిన పూర్తి సమయం విద్యుత్ సరఫరా కొనసాగుతుందని, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఈ సమస్య నెలకొంటుందని అన్నారు.



## ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు

### సమీక్షా సమావేశంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ రిజ్వీ

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** ప్రజా పాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులలో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్తు వినియోగదారాల నంబర్ తదితర వివరాలను సరి చేసేందుకు ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఎనర్జీ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.ఏ.ఎం.రిజ్వి జిల్లా కలెక్టర్‌తో కోరారు.మంగళవారం హైదరాబాదు నుండి ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీల అమలులో భాగంగా ఇటీవల గృహ జ్యోతి పథకానికి,అలాగే ఏల్పిజి సిలిండర్‌కి సంబంధించి గ్యాస్ కనెక్షన్ నెంబర్,విద్యుత్ వినియోగదారుల యుఎస్సీ నెంబర్లను సరి చేయటం,అలాగే పొరపాటున సదరు నంబర్లు ఇవ్వని వారినుండి వాటిని సేకరించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇదివరకే ఆదేశించడం జరిగిందని,ఎంపీడీవో కార్యాలయాలు,మున్సిపల్ వార్డులలో వీటిని ఏర్పాటు చేసి సమాచారాన్ని సేకరిస్తున్న విషయాన్ని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలకు ఎల్పిజి గ్యాస్ నెంబర్, బ్యాంకు పాస్ బుక్ మొదటి పేజీ జిరాక్స్, అలాగే ఆధార్ కార్డు, రేషన్




కార్డు నంబర్లు, ఎలక్ట్రిసిటీ బిల్ అన్ని వివరాలను ప్రజా పాలన సేవా కేంద్రాలలో సమర్పించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజా పాలన సేవా కేంద్రాలను అమల్లోకి తెచ్చి ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.పౌరసరఫరాల కమిషనర్ డి ఎస్ చౌహన్,ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీ,సిజిజి డిజి రాజేంద్ర నింజె తదితరులు ప్రజాపాలన సేవా కేంద్రాలపై పలు సూచనలు చేశారు.కాగా జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## యాసంగి ధాన్యం కొనుగోలుకు సిద్ధం చేయాలి

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్




**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** 2023-24 యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు.మంగళవారం అయన చాంబర్లో 2023- 24 యాసంగి ధాన్యం కొనుగోలు కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు.యాసంగిలో వీలైనన్ని ఎక్కువ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని పిఎసిఎస్, ఐకెపి అధికారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలును పూర్తి పకడ్బందీగా నిర్వహించాలని,ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని,ముఖ్యంగా అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమను కొలిచే యంత్రాలు,తూకం వేసే యంత్రాలు, టార్పాలిన్ల వంటి సౌకర్యాలను ముందే సిద్ధం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 2023-24యాసంగిలో గ్రేడ్ ఏ ధాన్యం కనీస మద్దతు ధర 2203/-రూపాయలు, సాధారణ రకానికి 2183/-రూపాయలు నిర్ణయించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా ఆయా శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని,వ్యవసాయ శాఖ యాసాంగిలో సాగు విస్తీర్ణం, మార్కెట్ కు వచ్చే అంచనా ధాన్యం వివరాలు సమర్పించాలని తెలిపారు. సీజన్ ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలు మద్దతు ధర, ఇతర వివరాలపై రైతులకు పూర్తిస్థాయిలో విస్తృతంగా అవనగాన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలను రవాణా కు సులభంగా ఉండే చోట ఏర్పాటు చేయాలని, 5కిలోమీటర్ల దూరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండేలా చూడాలని, ధాన్యం కొనుగోలుకు గాను అవసరమైన టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు ,ధాన్యం తూర్పారపట్టే మిషన్లు,తేమను కొలిచే యంత్రాలు, అన్నిటిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీసం 40 టార్పాలిన్లు ఉండేలా చూడాలని, అలాగే 2023- 24 యాసంగి సీజన్ ప్రారంభానికి ముందే అవసరమైన గన్ని బ్యాగులను సిద్ధం చేసి ఉంచుకోవాలని,రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు మిల్లుల జాబితాను ముందే సమర్పించాలని,అవసరమైన సిబ్బందిని, హమాలీలను సిద్ధం చేసుకోవాలని, అధికారిక స్థలాల్లో మాత్రమే ధాన్యాన్ని నిలవ ఉంచేలా చూడాలని,ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే గన్ని బ్యాగులు వాపస్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు.ధాన్యం కొనుగోలుకు ముందే తహసిల్దారులు, వ్యవసాయ అధికారులు సమావేశం నిర్వహించాలని చెప్పారు.పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు ,డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్, లీగల్ మెట్రాలజీ అధికారి రామకృష్ణ, మిల్లర్లు కే.నారాయణ, శ్రీనివాస్,పెద్దయ్య ,పవన్ కుమార్,పౌరసరఫలాలు,వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## లోక్ సభ ఎన్నికల్లో వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణ

### అర్హులైన వృద్ధులు సద్వినియోగం చేసుకునే అవకాశం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలోని లోక్ సభ ఎన్నికల నేపధ్యంలో సీనియర్ సిటీజెన్స్‌కి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం గతంలో 80 సంవత్సరాల వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించిదని ఇప్పుడు ఎన్నికల నిబంధన 27-ఏ క్లాజ్(ఇ)ని సవరించి ఫామ్ 12డి ద్వారా 85 సంవత్సరాలపై బడిన వారికి అవకాశం కల్పించిందని అర్హులైన వృద్ధులు హోమ్ ఓటింగ్ వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం : వెన్‌రెడ్డి రాజు

**చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త**

రాన్నున వేసవిలో మున్సిపాలిటీలోని ప్రజలకు ఎలాంటి తాగనీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎక్కడైనా ప్రైవేటు బోర్లు ఉన్నట్లైతే వాటిని పురపాలికంకు అప్పగించినట్లైతే వాటి నిర్వాణ బాధ్యత పురపాలక సంఘం తీసుకుని ప్రజలకు మరింత నీటిని అందించేందుకు పాటు పడుతుందన్నారు. ఒక ప్రణాళికాబద్దమైన సరళిలో పనులను గుర్తించి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీ స్వామి, బండమీది మల్లేశం, అంతటి



విజయ లక్ష్మీ, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణ గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, సల్తాన్ రాజు, సందగళ్ల విజయ సతీష్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఎండి.బాబా షరీఫ్, అధికారులు వెనల్ కుమార్, టి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# రాచకొండ రైతులపై అటవీ అధికారుల వేధింపులు మానుకోవాలి : టిడిపి నేత జక్కలి

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 5 ప్రభాతవార్త**



రాచకొండ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు వేసుకోవడానికి ప్రయత్నిస్తున్న రైతులను అటవీ భూములని అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తక్షణం మానుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన రాచకొండ ప్రాంతంలో పర్యటించారు. రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. తాత ముత్తాల నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోతున్న సమయంలో ప్రత్యామ్నయంగా బోర్లు వేసుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను వేధింపులకు గురి చేయడంతోనే గత ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుందని, అటవీ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంకు చెడు పేరు వస్తుందన్నారు. గత ఎన్నికల్లో గిరిజనులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అమలు చేస్తూ సర్వ హక్కులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, నెట్టు శ్రీకాంత్, ముత్యాల విజయ్‌కుమార్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నల్లబోతు భారతమ్మ, గోపరాజు భిక్షం, వలిగొండ మాధవ్, వావిళ్ల సత్తయ్య, నల్లబోతు నర్సింహ, రఘు, లాలు, రాములు, నల్లబోతు యాదయ్య తదితరులున్నారు.

# ఫిల్టర్ హౌస్‌కు కొత్త మోటార్లు మంజూరు

**హాలియా, మార్చి 5, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో గత ఐదు రోజుల నుండి నీళ్ళ రాక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం జరిగింది. ఫిల్టర్ హౌస్‌లోని పంపు మోటార్లు పూర్తిగా చెడిపోవడంతో కాలనీ ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని నాగార్జునసాగర్ పట్టణ ఓబిసి అధ్యక్షులు జంగయ్య తాగునీటి ఇబ్బందుల గురించి లింగారెడ్డి దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. లింగారెడ్డి వెంటనే స్పందించి పెద్దలు జానారెడ్డి ఎమ్మెల్యేకి తెలియజేసి ఈ పాత మోటార్లు మరమ్మతు చేయడం సాధ్యం కాదని తెలిసి కొత్త మోటార్లు తెచ్చుటకు అనుమతించడం జరిగింది. ఈ విషయంలో బాగా కృషి చేసి ఈ పైలాన్ కాలనీకి కొత్త మోటార్లు తేవడం మోటార్లు బిగించిన వెంటనే కాలనీ ప్రజలకు తాగునీటి సరఫరా చేసేందుకు



సిబ్బంది కృషి చేస్తున్నారు. మోటారు ఏర్పాటు చేసినందుకు ప్రజల తరపున కర్నాటి లింగారెడ్డికి జంగన్న కృతజ్ఞతలు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో కాలనీ ప్రజలకు పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరుగుతుందని వారు తెలిపారు.

# రాచకొండలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవాలి

**చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త**

ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల సరిహద్దు ప్రాంతమైన రాచకొండలో మహా శివరాత్రి సందర్భంగా అన్యమత ప్రచారం, గోమాంస విక్రయాలను నిషేదించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్-బజరంగ్‌దళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం అనంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు మంగళవారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. రాచకొండ ప్రాంతం ఎన్నో శతాబ్దాల కాలం నుంచి ధార్మిక, ఆద్యాత్మిక , చారిత్రక కార్యక్రమాలకు ప్రసిద్ది చెందిన ప్రాంతంగా, వైష్ణవం, శైవం సమానంగా విరాజిల్లుతూ ఇక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శివాలయం, నరసింహ క్షేత్రం నిత్యం భక్తుల జన సందోహ లతో కోలాహలంగా ఉంటుందన్నారు. సత్వరం గోమాంసం, అన్యమత ప్రచారాలను అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరిశె శేఖర్, ఐతరాజు స్వామి, పాశం వెంకటేశం, తీరునోజు నవీన్‌చారి, నాగరాజు, సుభాష్ చంద్రబోస్, గంగిరెడ్డి శ్రీధర్, మునగాల సమరసింహారెడ్డి తదితరులున్నారు.



# లెప్రసీ కాలనీలో అక్రమ నిర్మాణాలపై తహశీల్దార్‌కు వినతి



**బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త;** బీబీనగర్ మండల కేంద్రంలోని లెప్రసీ పీడిత ప్రజల కోసం గతంలో ప్రభుత్వం సర్వే నెం. 495లో 2 ఎకరాల భూమిని లబ్దిదారులకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించింది. ఇట్టి భూమిలో మగ్గురు లబ్దిదారులు మాత్రమే ఇండ్లు కట్టుకుని స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. గత మూడు నెలల నుంచి సదరు భూమిలో ఇండ్ల స్థలాలు కేటాయించని వారు సైతం ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. అంతే కాకుండా సుమారు 300 గజాల్లో చర్చి నిర్మాణం చేపడుతూన్నరు. ఎలాంటి అనుమతులు లేకుండా కేటాయించిన ప్లాట్లను ఆక్రమణకు గురి చేస్తూ కట్టడం ఏమిటని, అక్రమ నిర్మాణాదారులకు కొంత మంది గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి సహకరిసు ్తన్నారని ఆరోపిస్తూ పిట్టల అశోక్ తదితరులు ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

# రాచకొండ ఉర్సు వద్ద బోరు వేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 5 ప్రభాతవార్త**



రాచకొండ అజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో నూతన బోరు మోటార్‌ను మంజూరు చేయగా, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి.నమీం షరీఫ్, ఎండి.ఇసాఖాన్, దర్గా ముతవల్లి నవాబ్‌లు బోరును ప్రారంభించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ ్బం దులు కలుగకుండా నీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంబావితండా మాజీ సర్పంచు జగన్, రాములు, సులేమాన్ తదితరులున్నారు.

# నేడు దేవరకొండ మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే

**దేవరకొండ, మార్చి 05,ప్రభాతవార్త:**

దేవరకొండ మండలంలోని పలు గ్రామాలలో నేడు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు రత్యతండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న దుబ్బ తండాలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ, 10.30 ని.లకు పెద్ద తండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, 11.30 గంటలకు కొండ భీమనపల్లి రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం, 12 గంటలకు ఎంపిడిఓ కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం, అదేవిధంగా 1 గంటలకు పట్టణంలో ఉన్న పిపిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే యువజన కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ప్రతినిధులు మంగళవారం తెలిపారు.

# న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

**నకిరేకల్, మార్చి 5,ప్రభాతవార్త**




పట్టణంలోని న్యూవిజన్ స్కూల్ విద్యార్థులు ఐఐటి రామయ్య సైన్స్ టాలెంట్ పరీక్షలలో రాష్ట్రస్థాయి ర్యాంకులను సాధించినట్లు న్యూవిజన్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.అశోక్‌కుమార్, పోటీ పరీక్షల ఇన్‌చార్జి జి.రంజిత్‌రెడ్డిలు వెల్లడించారు. తమ పాఠశాలకు చెందిన 9మంది విద్యార్థులు మంచి ర్యాంకులను సాధించి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారన్నారు.

# నేడు కట్టంగూర్‌లో 18వ ఏకాదశి మహాయజ్ఞం

**కట్టంగూర్, మార్చి 5, ప్రభాతవార్త**

లోకకల్యాణార్థం స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి వారి ఆలయంలో సంకల్పించిన వార్షిక ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమంలో భాగంగా ఈనెల 6వ తేదీ బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు 18వ ఏకాదశి మహా యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస్ శర్మ తెలిపారు. యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తిగల దంపతులు, భక్తులు తన సంప్రదించాలని కోరారు.

## దొరకుంట గ్రామంలో త్రాగునీటి కష్టాలు

**–ఖాళీ బిందెలతో హరిజనవాడలో మహిళల నిరసన**

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో త్రాగునీటి కష్టాలు తీవ్రస్థాయికి చేరాయి. మహిళలు వీధుల్లో ఖాళీ బిందెలతో త్రాగునీటి కష్టాలు తీర్చా లంటూ నిరసనలు తెలుపుతున్నారు. ముఖ్యంగా గ్రామంలోని హరిజన వాడలో సరైన నీటి సరఫరా లేక త్రాగేందుకు గుక్కెడు నీరు రాక కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ గోడును ఎవరికి చెప్పుకున్న పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ట్యాంకర్ ఉన్నప్పటికి త్రాగునీటి



అవసరాలు తీర్చేందుకు ప్రాధాన్యత ఇవ్వకుండా గ్రామంలో చేపట్టే సీసీ రోడ్లు, డ్రైనేజీలు వంటి పనులకు కాంట్రాక్ట్ అవసరాలు తీర్చేందుకు ఉపయోగిస్తున్నారు. ఇదేమిటని అడగగా కాంట్రాక్ట్‌కు ఊరికే ఇవ్వడం లేదని, రూ.300లు చెల్లిస్తేనే ఇస్తున్నామంటూ సమాధానం చెబుతున్నారు. త్రాగునీటి కష్టాలు తీర్చాలంటూ ఎమ్మెల్యేను కోరుతున్నారు.

## పీఏసీఎస్ చైర్మన్‌గా రామారావు ఏకగ్రీవంగా ఎన్నిక

*నడిగూడెం, మార్చి05, ప్రభాతవార్త :*

నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్‌గా కొల్లు రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఫిబ్రవరి 29న 11 మంది డైరెక్టర్‌లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరగా ఉపాధ్యక్షుడు రాములును చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఓటింగ్ పద్ధతి ద్వారా యనను అధికారులు చైర్మన్‌గా ఎన్నిక చేశారు. మంగళవారం తిరిగి చైర్మన్ ఎన్నికకు సమావేశం నిర్వహించారు. రామారావు ఒక్కడే చైర్మన్ పదవికి నామి నేషన్ దాఖలు చేయగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా సహకార శాఖాధికారి పద్మ తెలిపారు. 11 మంది డైరెక్టర్‌లు ఈ ఎన్నికలో పాల్గొన్నారు. రామారావు మినహాయించి మిగిలిన వారు ఎవ్వరూ నామినేషన్ దాఖలు చేయలేదు.



దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. అందరిని కలుపుకుపోతూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎన్నికైన చైర్మన్ రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## కలకోవ గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

*మునగాల, ప్రభాతవార్త :*



మునగాల మండలంలోని కలకోవ గ్రామంలోని సమస్యలపై వనస విజయ్‌గౌడ్ కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతికు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పద్మావతి సమస్యల పరిష్కారానికై ప్రణాళికలు సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు.

## అభయాంజనేయస్వామి వారి దేవాలయంలో అన్నదానం

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*



కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల పెద్ద ఎత్తున పాల్గొనిస్వామి వారిక ఇప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నెల వారి దాతలు సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకురి అంజయ్య, ఆలయ సెక్రటరి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్‌బాల్ కోచ్‌కు ఘనసన్మానం

*నడిగూడెం, మార్చి05, ప్రభాతవార్త :*



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్‌బాల్ అకాడమీలో కోచ్‌గా పనిచేస్తున్న ప్రకాష్‌ను మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. మెదక్‌జిల్లాకు బదిలీపై వెళ్ళడంతో ఆయనకు వీడ్కోలు సన్మాన సమావేశాన్ని ఏర్పాటు చేసి పట్టు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ సీ.హెచ్.ధనవిజయలక్ష్మి మాట్లాడుతూ .. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు ఆయన ఎంతగానో కృసి చేశారని అన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించేందుకు చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించాలని అన్నారు. ఫుడ్‌బాల్‌కోచ్‌గా అందరి ప్రశంసలను అందుకున్నారని అన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాల నుండి ఎంతోమంది విద్యార్థులు జాతీయ స్థాయి వరకు ఎదగడానికి ఆయన ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. సన్మాన గ్రహీత ప్రకాష్ మాట్లాడుతూ.. ఇక్కడ పనిచేసిన కాలంలో తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు క్రీడలో రాణించేందుకు తన సూచనలు, సలహాలు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ వసంత, రేణుక, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవికృష్ణ, రజిని, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ, ఐహెచ్‌ఎల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ డీఆర్‌డీవో శిరీష

*మునగాల, ప్రభాతవార్త ::*

మునగాల మండలంలోని నర్సింహులగూడెం గ్రామపంచాయతీలోని నర్సరీ, ఐహెచ్‌ఎల్‌ను అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బీ.శిరీష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీ,ఐహెచ్‌ఎల్ పర్యవేక్షకులకు పలు సూచనలు చేశారు.



## కోదాడ వార్త



## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



*నడిగూడెం, ప్రభాతవార్త :*

ప్రభుత్వం పెన్షనర్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు రావెళ్ళ సీతారామయ్య, తదితరులు వినతిపత్రం అందజేశారు. పెన్షనర్ల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలలో కనీసం రెండు డీఏలను వెంటనే ప్రకటించాలని అన్నారు. రాష్ట్ర సాంస్కృతిక సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రామారావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, హుజుర్‌నగర్ యూనిట్ అధ్యక్షుడు సోమయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య

*అనంతగిరి, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పాలారం తండాకు చెందిన అంజలి అలియాస్ రమ్యను గడ్డి మందు త్రాగి మరణించింది. మృతురాలు తల్లి కౌసల్య పోలీసులకు సమర్పించిన ఫిర్యాదు మేరకు 2015లో పాలారం తండాకు చెందిన భూక్య రవి అనే వ్యక్తికి, తన కుమార్తెకు వివాహం జరిగిందని, తన భర్త కారు డ్రైవింగ్ వృత్తి చేస్తుండేవాడని, ఆ వృత్తి వదలేయమని తన కూతురు అల్లుడిని అడగగా వేరే పని దొరకకపోవడంతో తిరిగి డ్రైవింగ్ వృత్తి చేస్తున్నాడనే మనస్థాపంతో క్షణికావేశంలో ఈ నెల 11వ తేదీన గడ్డిమందు త్రాగగా చికిత్స నిమిత్తం ఖమ్మం ఆసుపత్రిలో చేర్పించామని, చికిత్స పొందుతూ సోమవారం చనిపోయినట్లు పేర్కొంది. తన కూతురు మరణం వెనుక ఎలాంటి అనుమానం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

## టీఆర్‌ఎస్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

*కోదాడ రూరల్, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ రూపంలో సామాన్య ప్రజల నుండి లక్షల రూపాయల వసూలు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా కోదాడలో చేయనున్న నిరసన కార్యక్రమానికి బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరు కావాలని మాజీ శాసనసభ్యుడు బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్యయాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎస్ఎఫ్ఐ

**ఆలేరు ప్రభాతవార్త:**

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో గత నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏకశిలా పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. సభ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరూ కూడా చైతన్యవంతంతో, విద్యార్థి జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని వారు అన్నారు. పదవ తరగతి విద్యార్థుల జీవిత గమనాన్ని నిర్ణయిస్తుందని వారన్నారు. అందుకే విద్యార్థులంతా క్రమశిక్షణతో చదువుకొని పైచదువుల కోసం ముందుకు వెళ్లాలని వారన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ మీలో ఉన్న భయాన్ని పోగొట్టి మీలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే ఈ టాలెంట్ టెస్ట్‌లు ఉపయోగపడతాయని వారన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులుగా మీరు అగ్రభాగాన నిలబడాలని ఎస్ఎఫ్ఐ మీకు గుర్తు చేస్తూ త్వరలో జరగనున్న వార్షిక పరీక్షలకు సిద్ధం చేయడం కోసమే ఈ టాలెంట్ నిర్వహించిందని వారన్నారు. విద్యార్థులు చిన్నతనంలోనే చెడు అలవాట్లకు బానిస కావద్దని, మంచి చెడులను అర్థం చేసుకోవాలని, చిన్న చిన్న వాటికి మనస్థాపన చెందవద్దని, మంచి ఆలోచనను అభివృద్ధి చేసుకోవాలని



విద్యార్థులకు తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ అధ్యయనం పోరాటం అనే ఆచరణాత్మక నినాదాలు ముందుకు తీసుకెళ్తూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను తీసి వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని వారన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని లక్ష్యాలవైపు ప్రయాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు ధూపటి వెంకటేష్, కందుల నాగరాజు, కంతి విక్రమ్, కాముని ప్రణయ్, వైస్ ప్రిన్సిపాల్ నఫీస్, ఉన్నిసా, ఏకశిలా ఉపాధ్యాయులు వంశీధర్, మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల హక్కులను హరిస్తున్న మోడి ప్రభుత్వం

**గరిడేపల్లి,మార్చి 5 ప్రభాతవార్త**




మహిళల హక్కులను మోడి ప్రభుత్వం కాలరాస్తుందని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్ ,వల్లపుదాసు సంతోష్‌విమర్శించారు. మండలంలోని వెలిదండ గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మోడి పాలనలో మహిళల నిర్ణయాధికారాలను కాలరాస్తు పితృస్వామ్య భావాజాలాన్ని బలోపేతం చేస్తు మహిళా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. అంతర్జాతీయ మహిళా శ్రామిక హక్కుల పోరాట దినం పురస్కరించుకున ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. 77సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో సంపూర్ణమైన రాజకీయ,ఆర్థిక స్వయం నిర్ణయాధికారాన్ని మోడి పాలనలో సాధించలేకపోయారని తెలిపారు. పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజావ్యతిరేక పాలనగా ఘనత సాధించిందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులను, మతోన్మాదం,కులతత్వం, సామ్రాజ్యవాద విష సంస్కృతిని మోడి ప్రభుత్వం పెంచి పోషించిందన్నారు. కార్యక్రమంలో పోటు మంగమ్మ, సువార్త చైతన్య, నాగమ్మ, లక్ష్మి, మల్లమ్మ, జిలకర రేణుక, లక్ష్మి, సంధ్య, సరస్వతి, చైతన్య, స్వాతి, శైలజ,భాగ్యమ్మ, రాజేశ్వరి, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కామళ్ల శ్రీను, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగశ్వరరావు, చింతమల్ల అంజయ్య, మల్లయ్య, కుమరయ్య, ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ యూనివర్శిటీలో టిఎంసి దిష్టిబొమ్మ దహనం

– ఏబివిపి

**నల్గొండ అర్బన్,ప్రభాతవార్త:-**

గత కొన్ని రోజులుగా దేశం అంతా చర్చనీయాంశమైన ఘటన పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని తృణమూల్ కాంగ్రెస్ అధికార పార్టీ నాయకులు, షాజహాన్ షేక్ అతని అనుచరులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని గిరిజన తెగప్రాంత ప్రజలపై దాడులు ఖండిస్తూ మహాత్మగాంధీ యూనివర్శిటిలో ఏబివిపి ఆధ్వర్యంలో టిఎంసి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఏబివిపి రాష్ట్ర కార్యసమితి సభ్యులు నవీన్ కుమార్,జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ కుమారు మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో మహిళలను ఒక లైంగిక యంత్రాలుగా చూస్తూ,పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని అధికార పార్టీ



నాయకులు మహిళలను వివిధ రకాలుగా వేదిస్తూ పార్టీ కార్యాలయాలకు రప్పించుకొని మరి హత్యాచారాలు చేయడం యావత్ సమాజం సిగ్గుతో తలదించుకునే దుస్థితి అన్నారు. ఈ సంఘటనను యావత్ సమాజం ప్రశ్నిస్తుందని సందేశావలీ సంఘటన పైన వెంటనే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాకర్,అభినవ్, మురళీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి వెంటనే రుణమాఫి చేయాలి

....సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దండ వెంకట్‌రెడ్డి

**ఆత్మకూర్(ఎస్),5మార్చి,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రుణ మాఫి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దండ వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో జరిగిన సిపిఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రుణమాఫి కాకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.ఎన్నికల హామి ప్రకారం2లక్షల లోపు రుణాలు అన్నింటినీ మాఫి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు డబ్బులు కేవలం 3ఎకరాలకు మాత్రమే ఇచ్చారని, మిగిలిన రైతులకు రైతు బంధు విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటి సభ్యులు మాణిక్యం,దేవరకొండ భిక్షం,మురపాక సైదులు, ఏరగాని సైదులు,కానుగు దుర్గయ్య, ఐలయ్య,మామిడి లింగయ్య,పిడమర్తి నరసయ్య,కవితలు పాల్గొన్నారు.



# ఇస్మాయిల్‌పల్లిలో ఉచిత వైద్యశిబిరం

**కట్టంగూర్, మార్చి 5,ప్రభాతవార్త**




మండలంలోని ఇస్మాయిల్‌పల్లిలో మంగళవారం మొబైల్ మెడికేర్ యూనిట్(ఎంఎంయు) ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ బ్రాంచ్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో గ్రామ యువజన నాయకులు,రెడ్ క్రాస్ మెంబర్ అలుగుబెల్లి రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో వయోవృద్దులకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఆకుల శశిధర్ జనరల్ ఫిజీషియన్, రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాములు పర్యవేక్షణలో ఆరోగ్య పరీక్షలు చేసి వారికి విటమిన్ కాల్షియం టాబ్లెట్స్, మందులతో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను తెలియజేశారు.ఈక్యాంపులో మేనేజింగ్ కమిటీ మెంబర్, నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ సూరెడ్డి సరస్వతి,రెడ్ క్రాస్ యూత్ వాలంటీర్ యనమల అంజయ్య,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, జాల ఆంజనేయులు, మాద సైదులు, నవీన్‌యాదవ్, అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి,రెడ్ క్రాస్ సిబ్బంది సద్దాం, హుస్సేన్, శ్రీనివాస్, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికునికి గాయాలు

**కట్టంగూర్, మార్చి 5,ప్రభాతవార్త**



మండలంలోని చెర్వుఅన్నారంలో ప్రమాదవశాత్తు గీత కార్మికుడు తాటిచెట్టుపైనుంచి పడి తీవ్రంగా గాయపడిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పొడిచేటి పాపయ్యగౌడ్ రోజువారిలో భాగంగా మంగళవారం తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించి పలువురి అతన్ని హుటాహుటీన నల్లగొండలోని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా బాధితున్ని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాల మల్లేష్‌గౌడ్ పరామర్శించారు. ప్రభుత్వం బాధితున్ని అన్నిరకాలుగా ఆదుకొని అతన్ని కుటుంబానికి అండగా ఉంచి సరైన వైద్యం అందించాలని మల్లేష్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మంత్రి ఉత్తమ్ చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం


**గరిడేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా వేసవికాలం ప్రారంభంలో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారని మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా తెలిపారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి సమస్య పరిష్కారం కాలేదని దీంతో ఈ సమస్యను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. స్పందించిన అధికారులు వెంటనే గ్రామంలో అన్ని ప్రాంతాలకు భగీరథ నీటిని అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎక్కడ ఎక్కడ సమస్య ఉందో తెలుసుకుని వాటిని పరిశీలించి తాగునీరు అందించేవిధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు వినతి

**చండూరు,5మార్చి,(ప్రభాతవార్త):** గ్యాస్ సిలిండర్ వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ చండూరు పట్టణంలో అందుబాటులో లేకపోవడంతో ఇతర ప్రాంతంనుండి వచ్చేవారు గ్యాస్ సిలిండర్‌పై 50నుండి 60 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని చండూరు పట్టణంలో గ్యాస్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని కోరుతూ చండూరు జాగృతి వినియోగదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. చండూరు డివిజన్ కేంద్రమైనా గ్యాస్ ఏజెన్సీ లేకపోవడం కారణంగా ఏజెన్సీలు వినియోగదారులనుండి అదనపు చార్జీలను వసూలు చేస్తున్నారని,నిరుపేద,మధ్యతరగతివారు అదనపు చార్జీలను ఇవ్వలేక ఇబ్బందులు పడుతున్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని వెంటనే గ్యాస్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని వారు వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.ఈ వినతి పత్రం అందించినవారిలో జాగృతి వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరందాసు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు గందూరి నరసింహ, సహాయ కార్యదర్శి జూలూరు వెంకటేశం, కోశాధికారి గంజి వెంకటేశం,తదితరులు ఉన్నారు.



# చేనేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మహేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

**...లేదంటే ఆంధోళనలు ఉధృతం చేస్తాం**

**...పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య**

**చండూరు,5మార్చి,(ప్రభాతవార్త):** చేనేత కార్మికులపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి కులాన్ని దూషించిన సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే మహేందర్‌రెడ్డిని కఠినంగా శిక్షించాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని,కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం ఆయనను పార్టీనుండి



తొలగించాలని లేకుంటే ఆంధోళనలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. చేనేతలు,పద్మశాలిలు అంతా ఐక్యంగా ముందుకు వచ్చి మహేందర్‌రెడ్డిపై తగిన చర్యలు తీసుకు నేంతవరకు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు.కెకె మహేందర్‌రెడ్డి చేనేత కార్మికులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని,లేనిపక్షంలో ఆయన ఎక్కడ తిరిగితే అక్కడ దండ నలతో సన్మానించక తప్పదని హెచ్చరించారు. చేనేతపట్ల, పద్మశాలిలపట్ల ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఖబర్దార్ అని అన్నారు.

# గ్రామాల్లో మంచినీటి సమస్య రాకుండా చూడాలి

**సమీక్షా సమావేశంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య**

**కట్టంగూర్, మార్చి 5,(ప్రభాతవార్త)** వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మంచినీటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య సూచించారు. మంగళవారం మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపిపి పాల్గొని మాట్లాడుతూ వేసవికాలం రావడంతో గ్రామాల్లో నీటి సమస్యలు ఏర్పడకుండా తగువిధంగా జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందని, వేసవికాలంలో ఎండలు తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలకు తాగునీటి సమస్యలు ప్రజలకు ఎదురుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైతే నీటి సమస్య ఏర్పడుతుందో ప్రత్యేకమైన చర్యతో గ్రామాలకు అందుబాటులో ఉన్న రైతుల బోరు మోటర్ ను ఉపయోగించుకునేలా ప్రజలకు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిపి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల్లో భాగంగా సమావేశం నిర్వహించడం ప్రతి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండి ప్రజలకు నీటి సమస్య ఇతర సమస్యలు ఎదురవకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులు అందరిపై ఉందన్నారు. అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఈసమావేశంలో ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు, సూపరింటెంటెంట్ చింతమల్ల చలపతి, వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు పరీక్షప్యాడ్లు,పెన్నులపంపిణీ

**కట్టంగూర్, మార్చి 5,(ప్రభాతవార్త)**



మండలంలోని పామనగుండ్ల గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరిక్షకు కావలసిన ప్యాడ్లు,పెన్నులు ఇతర సామాగ్రిని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక,ఉన్నత పాఠశాల స్థాయిలో విజ్ఞానాన్ని పెంపొందించుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.విద్యార్థులు చదువుకున్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.రాఘవచారి,గ్రామ మాజీ సర్పంచ్ వడ్డె సైదిరెడ్డి,గ్రామ నాయకులు గుండాల శ్రీను,నూకల చంద్రయ్య,బండారు గణేష్, బీమనబోయిన నర్సింహ, కారంపాడి సాయికుమార్, బండారు మధు, ప్రవీణ్, సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

# ట్రాక్టర్ దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు

**ట్రాక్టర్, ట్రాలీ స్వాధీనం**

**దేవరకొండ, మార్చి 05,ప్రభాతవార్త:** ట్రాక్టర్ చోరీకి పాల్పడిన ఓ నిందితుడిని పోలీసులు పట్టుకొని ట్రాక్టర్, ట్రాలీని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ నరసింహులు విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద పార్కింగ్ చేసిన మడమడక గ్రామం మేడవోని అంజయ్యకి చెందిన ట్రాక్టర్‌తో కూడిన ట్రాలీని ఫిబ్రవరి 18న అపహరించగా హాలియా వద్ద నిందితుడు మైనంపల్లి గ్రామానికి చెందిన పులిజాల గణేష్‌ను చాకచక్యంగా పట్టుకొని ట్రాక్టర్, ట్రాలీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దొంగను పట్టుకున్న కానిస్టేబుల్ తిరుపతయ్య, హోంగార్డులు సింహాద్రి, రాజారాం, శంకర్, యాదయ్యలను సిఐ అభినందించారు.






# వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**...వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం**

**...శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,మాజి ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



**చందంపేట,5మార్చి,ప్రభాతవార్త:** వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసు కోవాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్ల గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌లు అన్నారు.మంగళవారం చందంపేట మండల కంబాలపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య కుమారుడు వెంకటేష్ తల్లి లక్ష్మమ్మల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యశిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వైద్యులు,లయన్స్‌క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌గా విజయకుమార్

**చింతపల్లి,5మార్చి,(ప్రభాతవార్త):** నూతన తహసీల్దార్‌గా పి.విజయకుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ హైద్రాబాద్ రూరల్ యూనిట్ నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు.గతంలో ఇక్కడ పని చేసిన ఎమ్మార్వో శంషిద్దీన్‌ను ముఖ్యమంత్రి కార్యాలయానికి బదిలీ చేశారు. చింతపల్లి మండలంలో ప్రజలకు సేవలు అందించ చేందుకు ముందుంటానని విజయకుమార్ అన్నారు. ప్రజల సమస్యలు అవసరాలకు అనుగుణంగా పని చేస్తానని ఎమ్మార్వో విజయకుమార్ అన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ అర్షద్, ఆర్ఐ యాదయ్య,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# మహిళ సాధికారత, మహిళ చట్టాలపై అవగాహన

**చింతపల్లి,5మార్చి,(ప్రభాతవార్త):**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుర్మేడు గ్రామంలోని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో ప్రశాంతపురి తండా, బిసికాలనీలో మంగళవారం మహిళ సాధికారత, మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల సాధికారత, హక్కులు, చట్టాల గురించి అవగాహన కల్పించారు. హెల్ప్‌లైన్ నెంబర్లు1098, 100,102 గురించి మహిళలకు వివరించారు.సఖి కేంద్రం సేవలు,మహిళల సాధికారత,మహిళా చట్టాలు, గృహహింస చట్టం,పని చేసే చోట లైంగిక వేధింపులు చట్టం,బాల్య వివాహాలు,పలు పథకాల గురించి కార్యక్రమంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రజిత, నీలావతి, వెంకటమ్మ, దురేశ, ఆయాలు మనెమ్మ,తల్లులు,పిల్లలు,కిషోర బాలికలుపాల్గొన్నారు.

# ముస్తాబయి వచ్చి.... ముచ్చటగా బోధించి !

*చిట్యాల రూరల్, మార్చి 05, ప్రభాతవార్త:*

చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు మంగళవారం జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించి పాఠశాల బాధ్యతలను నిర్వర్తించారు. ప్రత్యేక అలంకరణలో 25 విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయ వృత్తి చేపట్టి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు చెబుతూ ఆకట్టుకున్నారు. అలాగే నాయకులుగా, ఉన్నతాధికారులుగా ఏడుగురు పాత్రధారణ చేసి ముచ్చట గొలిపారు. ప్రిన్సిపాల్‌గా రొండి చైతన్యశ్రీ, జిల్లా కలెక్టర్‌గా బొమ్మగోని ప్రత్యూష విద్యాశాఖ మంత్రిగా మామిడి క్షితిక్ష, జెడ్పి చైర్‌పర్సన్‌గా బాగం మహాలక్ష్మి, జిల్లా విద్యాధికారిగా ఆవుల వంశీ, జిల్లా ఉపవిద్యాధికారిగా రొండి సబిత, మండల విద్యాధికారిగా రూపని ప్రసన్న, ఉపాధ్యాయులుగా బోగ ఆనంది, కొండ విన్ని, ఇందు, వర్షిత, విద్యశ్రీ, అలేఖ్య, శివమణి, మణికుమార్, శివసాయి, మల్లికార్జున్, విశ్వసాయి, జ్యోతి, శ్రీనాద్, సుప్రీత్, మత్స్యగిరి, షైబాజ్, రిశాకుమారి, రిషిక, నర్సింహ స్వామి, శశికుమార్, ప్రణీత్‌లు అనుకరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులు తమలోని నాయకత్వ లక్షణాలు ప్రదర్శించడానికి చక్కని వేదికగా ఉపయోగించు కున్నారు. తోటి విద్యార్థులకు బోధించిన తీరు ఎంతగానో ఆకట్టుకుంది. ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులు వారి అనుభవాలను సమావేశంలో పంచుకున్నారు. బోధనలో ప్రతిభ చాటిన



వారిని పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ అభినందించి బహుమతులు అందజేసి మాట్లాడారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఏ వృత్తిని అయితే విద్యార్థులు నిర్వహించారో దానిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు వస్తాయని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, బొడిగెరాణి, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, కోనేటి యాదగిరి, మునుకుంట్ల స్వాతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ముధో సంపత్తి హక్కులపై సెమినార్

*నార్కట్‌పల్లి, మార్చి 5 ప్రభాతవార్త*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మేధో సంపత్తి విభాగం –శాస్త్ర మరియు సాంకేతిక మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర శాస్త్ర మరియు సాంకేతిక మండలి ఆధ్వర్యం లో "ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పాలసీస్ ఫర్ స్టేట్ యూనివర్సిటీస్ ఆండ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఇన్ ట్రెడిషనల్ నాలెడ్జ్ ఆండ్ బయోటెక్నాలజీ" అనే అంశంపై యునివర్సిటీలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నేడు ఒక్క రోజు సెమినార్ నిర్వహించనున్నట్లు ఐపిఆర్ సెల్ బాధ్యులు డా॥దోమల రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాలలో మేధో సంపత్తి హక్కుల సాధన గుర్తింపు, బయో టెక్నాలజీ రంగంలో సాంప్రదాయక మేధా వంటి అంశాలపై చర్చించనున్నారు. కార్యక్రమానికి యునివర్సిటీ ఉపకులపతి గోపాల్‌రెడ్డి, ఉస్మానియా లా కళాశాల జి.బి రెడ్డి, సిహెచ్ ప్రశాంతి తదితరులు ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రసంగించనున్నారని వారు తెలిపారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

*నార్కట్‌పల్లి, మార్చి 5 ప్రభాతవార్త*



మంచి విద్యతోనే విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోగలరని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎ.పి.లింగోటం ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. మంగళవారం గ్రామానికి చెందిన నిమ్మశెట్టి చిరంజీవి తమ తల్లిదండ్రుల 11వ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్ళను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆధ్యక్షత వహించిన ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సహాయార్థం ఎంతో మంది దాతలు ముందుకు వస్తారని, విద్యార్థులు ఆ అవకాశాలను ఉపయోగించుకుని మెరుగైన ప్రతిభనను కనబరిచి అందరి ఆకాంక్షలను నెరవేర్చి తమ కలలను సాకారం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ఆపద్దర్మ సర్పంచ్ నూకల శంకర్, చెర్వుట్టు ఆలయ మాజి ధర్మకర్త గడ్డం పశుపతి, యాదవ సంఘం చైర్మన్ పల్లగొర్ల లింగయ్య, ఓయు విద్యార్థి ఉద్యమ నాయకులు గద్దగూటి యాదగిరి, నాయకులు కోనేటి హనుమయ్య, బండి మహేశ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు , నిమ్మశెట్టి చిరంజీవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సభ్యత్వ నమోదు ప్రారంభం


*చిట్యాల రూరల్, మార్చి 05, ప్రభాతవార్త:*



చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో ఉపాధి హామీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు, మండల కార్యదర్శి మెట్టు పరమేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండాకాలం ప్రారంభమైనందున కూలీలకు అవసరమైన మంచినీళ్ళు, టెంట్, కూలీల చిన్న పిల్లలను ఎత్తుకోవడానికి ఒక మనిషిని, మెడికల్ కిట్లు, రూ. 5లక్షల ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. భూగర్భ జలాలు అడుగంటి సందర్భంగా రైతుల పొలాలు ఎండిపోయి రైతులు, రైతు కూలీలకు పనిలేక, దినసరి కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో ఒక ఉప గ్యారెంటీ వ్యవసాయ కార్మికులకు రూ. 12వేలను లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ లోపు కూలీల ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు మెట్టు మల్లేష్, ఊడుగు సత్తయ్య, మెట్టు నరసింహ, మెట్టు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

*నార్కట్‌పల్లి, మార్చి 5 ప్రభాతవార్త*



ఈ నెల 18 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టి.జి.లింగంగౌడ్ అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్ళను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి.రాములు, ఉపాద్యాయులు సంధ్యారాణి, సుశీల, సంస్థ ఈసి సభ్యులు నాగచారి, జక్కలి రాజశేఖర్, బండారు రాజ్యలక్ష్మి, షణ్ముఖ చారి, ధైద నాగరాజు, సిగ బన్నీ, లింగాల పూజ, చరణ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, మార్చి 5 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామ సమీపంలోని పైలాన్ వద్ద ఉన్న శ్రీ జమదగ్ని రేణుకా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించి, రైతులందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారిని సేవించి మొక్కులు తీర్చుకున్నారు.

## లింగయ్యకు నివాళులు అర్పించిన దూదిమెట్ల

**నార్కట్‌పల్లి, మార్చి 5 ప్రభాతవార్త:** మండలంలోని చిన్నరాయణపురం గ్రామానికి చెందిన సొప్పరి లింగయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందారు. మండల మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య మంగళవారం ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి: తుమ్మల నాగరాజురెడ్డి

*చిట్యాల రూరల్, మార్చి 05, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎల్ఆర్ఎస్ విధానాన్ని ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేసి అధికార పక్షానికి రాగానే రుసుము వసూలు చేస్తామని ప్రకటించడం తగదని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం చిట్యాల మండల అధ్యక్షులు తుమ్మల నాగరాజురెడ్డి మంగళవారం ఒక ప్రకటనో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని గతంలో డిమాండ్ చేసిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క గతంలో చెప్పిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌తో క్రమబద్ధీకరించి నూతన విధానం తీసుకొస్తే లక్ష రూపాయలు పేదల దగ్గర



వసూలు చేస్తున్నారని గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు సుమారు రెండు లక్షల మంది వద్ద ఎల్ఆర్ఎస్ వసూలు చేసేందుకు క్యాబినెట్ కమిటి తీర్మానం చేయటం తగదన్నారు. మార్చి నెలలో ఎల్ఆర్ఎస్ వసూలు చేయాలని గత క్యాబినెట్ నిర్ణయించింది. దాన్ని వ్యతిరేకిస్తూ, ఉచితంగా ఎల్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం నిర్వహించనున్న ధర్నాలో పార్టీ యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# యాదాద్రి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు స్వస్తివాచనంతో ప్రారంభం



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైనటువంటి శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలు ఆరు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు గాను యాదాద్రి దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు మంగళవారం స్వస్తివాచనం రక్షాబంధనంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, పురోహితులు, ఆలయ అధికారులు, స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రెండవ రోజు బుధవారం ధ్వజారోహణం బేరి పూజ దేవత ఆహ్వానం అగ్ని ప్రతిష్ట నిర్వహించనున్నారు. మూడోరోజు గురువారం రాత్రి 7 గంటలకు శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించబడుతుంది. నాలుగవ రోజు శుక్రవారం అభిషేకములు రాత్రి లింగోద్భవకాలమున మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకము నిర్వహిస్తారు. ఐదవ రోజు శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు లక్ష బిల్వార్చన నిర్వహించి రాత్రి శ్రీ రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం నిర్వహించబడుతుంది. 6వ రోజు ఆదివారం మధ్యాహ్నం పూర్ణాహుతి నిర్వహించి రాత్రి డోలోత్సవంతో బ్రహ్మోత్సవాలు పూర్తి కానున్నాయి. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలసిందిగా యాదాద్రి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.రామకృష్ణారావు కోరారు.

# అన్ని గ్రామాలలో కొనసాగుతున్న గ్రామస్తుల గస్తీలు

## -అభినందిస్తూ ప్రోత్సహిస్తున్న ఎస్ఐ సుధాకర్ రెడ్డి

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలంలోని అన్ని గ్రామాలలో దొంగతనాల నివారణకు గ్రామస్తులు గస్తీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఎస్ఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అభినందించారు. ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండడంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. బైకుల దొంగతనాలు, పశువుల దొంగతనాలు, ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు జరుగుతున్నాయని, ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా ఇంటి పక్క వారికి, పోలీసు శాఖ వారికి సమాచారం ఇవ్వాలని, ఇంటి వైపు గస్తీ తిరుగుతామన్నారు. షాపులు ఉన్నవాళ్లు ఎట్టి పరిస్తితిలోనూ క్యాష్ కౌంటర్లు, డబ్బు, విలువైన వస్తువలు ఉంచకూడదన్నారు. షాపు యజమానులు షాపు బయట, లోపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అప్రమత్తంగా ఉండాలని, ఇంటి వద్ద లేదా మహిళలు పొలాల వద్ద ఉన్నప్పుడు అపరిత వ్యక్తులు అడ్రస్ అడగడానికి లేదా మరేదైనా పని ఉంది అంటూ ఒంటరి మహిళల దగ్గరకు వచ్చి మెడలో గొలుసులు లాక్కొని వెళ్లే ప్రయత్నం చేస్తారన్నారు. పరిచయం లేని వ్యక్తులు టీవీ రిపేర్ అని, ఇంటర్నెట్ కనెక్షన్ అని ఇల్లు అద్దెకు కావాలని వస్తారు, వారి విషంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ మధ్యకాలంలో పిల్లల్ని ఎత్తుకుపోతున్నారని, అక్కడక్కడ వార్తలు వస్తున్నాయని, రాత్రివేళ ఎవరైనా



తెలిసిన వాళ్లు పిలిచినట్టు పిలిచిన తొందరపడి డోర్ తెరవొద్దన్నారు. ఈ క్రమంలో రాజాపేట మండల గ్రామాలలో గత కొన్ని రోజులుగా గ్రామ యువత, ప్రజానీకం ఏ విధంగానైతే రాత్రి పూట గ్రామాలలో దొంగతనాలు జరగకుండా గస్తీ నిర్వహిస్తున్నారో అదే మాదిరిగా ఈరోజు కూడా గస్తీ చేయాలని కోరారు. కొన్ని రోజులు మనం ఇలాగే చేసినట్లయితే ఎలాంటి నేరములు జరగకుండా నిరోధించగలమన్నారు. గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తి కనిపించినట్లయితే ఆపి వారి యొక్క పూర్తి వివరాలు తెలుసుకొని, ఏదైనా అనుమానం కలిగినట్లయితే వెంటనే సమాచారం పోలీసులకు అందించాలన్నారు.

# అయోధ్య బాల రాముని దర్శించుకున్న వారికి సత్కారం

**రాజాపేట ప్రభాతవార్త:**

అయోధ్య బాల రాముని దర్శనం చేసుకొని మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సోమవారం రాత్రి రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సత్కారం చేశారు. మొదటగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఆలయ నిర్మాణం స్వామివారి దర్శన విశేషాలు, అనుభూతులు, అనుభవాలు పబ్బోజు శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, చట్లపల్లి శ్రీధర్‌లు తెలిపారు. అయోధ్య శ్రీరాముని దర్శనం వల్ల జన్మ ధన్యమైనట్లుగా వారు భావించారు. ఊట్కూరి అశోక్ గౌడ్, ఉప్పల నరసింహులు, కందుకూరి నాగరాజు, ఇమ్మడి శ్రీనివాసులు, బిజ్జాల నరసింహులు, ఉప్పల రమేష్, నాళ్ల శేఖర్, మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, పెద్ది సంతోష్‌కుమార్, బిర్రు శ్రీనివాసులు, ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం, బెజుగం చంద్రశేఖర్, పబ్బోజు రాధమ్మ, గౌటే బాలరాజు, బుడుమ సత్యనారాయణ, బిర్రు భాగ్యలక్ష్మి, ఉప్పల స్వప్న, ఆడెపు శేఖర్, మెరుగు



ఆనందం, ఊనూరు బిక్షపతి, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం చేసే తీర్థ ప్రసాదాలు అందించారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**వలిగొండ ప్రభాతవార్త:**

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెర్క జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పబ్బు నారాయణ అన్నారు. మంగళవారం యూత్ ఫర్ సేవ వారి సహకారంతో జగన్నాథం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని గోకారం గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, జామెటరీ, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న అసమానతలు తొలిగిపోవాలన్న, సమాజంలో ఉన్నత స్థానంలో ఉండాలన్న విద్య చాలా అవసరం అని, విద్యార్థులు చెడు మార్గాలుకు లోనుకాకుండా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ ప్రతినిధి మెంగ అరవింద్, జగన్నాథం ట్రస్ట్ సభ్యులు చెర్క వెంకటేష్, మద్దెల రాజయ్య, తుర్కపల్లి సురేందర్, కవిడే సురేష్, నారి రామస్వామి, జంగయ్య, శనిగారపు పాండు, కొమ్మగోని అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త



## రైతు బంధు జాప్యం చేయకుండా అందరికీ ఇవ్వాలి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**




రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఈ పంటకు సంబంధించిన రైతుబంధు అందరికీ వెంటనే ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పోచంపల్లి మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సమావేశం జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ.. నతూనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యాసంగి పంటకు సంబంధించిన రైతుబంధు నేటికి అందరికీ ఇవ్వకపోవడంతో కానీ ఒక్క మెసేజ్ ఆయనకు చెప్పు నా పరిస్థితి బాగాలేదు అని, ఒక మాట ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, నాటు పెట్టి కూడా మూడు నెలలు గడిచిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఈసారి ఇస్తానన్న విధంగా అందిరకీ రైతుబందు వెంటనే ఇవ్వాలని నర్సింహ్మా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా ఘనంగా మండల పూజ

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని అత్యంత మహిమ గల అతి పురాతన సకల దేవతా నిలయమైన శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి మండల పూజా కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా సాంప్రదాయంగా జరిగింది. అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగి 41 రోజులు అయిన సందర్భంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహించాల్సిన మండల పూజా కార్యక్రమం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జరిగింది. అష్టోత్తర పూజలు గొత్రనామాలతో అర్చనలు భజన పల్లకి సేవ ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్బోజు శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, చెట్లపల్లి శ్రీధర్, ఊట్కూరి అశోక్ గౌడ్, ఉప్పల నరసింహులు, కందుకూరు నాగరాజు, ఇమ్మడి శ్రీనివాసులు, బిజ్జాల నరసింహులు, ఉప్పల రమేష్, నాళ్ల శేఖర్, మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, పెద్ది సంతోష్‌కుమార్, బిర్రు శ్రీనివాసులు, ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం, బెజుగం చంద్రశేఖర్, పబ్బోజు రాధమ్మ, గౌటే బాలరాజు, బుడుమ సత్యనారాయణ, నంగునూరు సోమయ్య, బిర్రు భాగ్యలక్ష్మి, ఉప్పల స్వప్న, ఆడెపు శేఖర్, మెరుగు ఆనందం, కూనూరు బిక్షపతి, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తు పెరుగుతున్న మహిమ గల శ్రీస్వయంభు శివలింగం







## శివలింగం పైభాగం నుంచి గంగమ్మ తల్లి
## దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న మేళ్లచెరువు శివపార్వతులు

**మేళ్లచెరువు మార్చి 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మేళ్లచెరువులో గల శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభు లింగేశ్వర స్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగం పవిత్ర మహిమలతో ప్రతి సంవత్సరం సుమారు అంగుళం వరకు ఎత్తు పెరుగుతున్న శివలింగంగా కోట్లాదిమంది భక్తులు దర్శించుకుంటున్నారు. శ్రీస్వయంభు శివలింగం పై భాగంలో మూడు చేతివేళ్లు పట్టే విధంగా రంధ్రం కలదు. అట్టి రం ధ్రం నుంచి ఆలయ అర ్చకులు మూడు చేతివేళ్లతో పవిత్ర గంగాజలం తీస్తూ ఉంటే వస్తూ ఉంటుంది. అలా రాత్రింబవళ్లు తీసినా ఎంత తీస్తే అంత నీరు వేలాది సంవత్సరాలనుంచి వస్తూ ఉండటం ప్రత్యేక విషయం. ఇట్టి పవిత్రమైన నీటిని అర్చకులు తీస్తూ భక్తులకు తీర్థంగా ఇస్తూ ఉంటారు. ఇట్టి స్వయంభు గంగాజలం తాగిన వారికి, తీర్థం తీసుకున్న వారికి అనారోగ్యాలు తొలిగిపోతాయని భక్తులంతా నమ్ముతుంటా రు. ఇట్టి పవిత్రమైన శివలింగం ముందు భాగంలో శివుడు, వెనుకభాగంలో పార్వతిదేవి పైభాగంలో గంగమ్మ తల్లితో, పార్వతిదేవితో సాక్షాత్తు కైలాసనాధుడే, సాక్షా తు ్త శివుడే ఇక్కడ శ్రీస్వయంభు శివలింగం రూపంలో వెలిసి పూజలందుకుంటున్నందున ఈ పవిత్ర శివాలయం దక్షిణ కాశీగా విరాజిల్లుతూ భక్తులకు సాక్షాత్తు శివ పార్వతులే దర్శనమిస్తున్నారనే నమ్మకాన్ని కలిగిస్తుంది. కాకతీయులు క్రీ.శ.1311లో ఈ పవి త్ర ఆలయంను నిర్మాణం చేసినట్లుగా ఆలయ ప్రాంగణంలో గల శిలా శాసనంలో స్పష్టంగా రాసి ఉన్నది. ఆనాటి పాత రోజుల్లో ఈ ప్రదేశంలో గొల్లకుంటబావి అనే ఒక బావి కలదు. ఇక్కడ యాదవ గొల్లలు ప్రతి నిత్యం పశువులను మేపుతూ ఉండేవారు. ఆనాటి రోజుల్లో ఈ ప్రాంతంలో దిట్టంగా సిమెంట్ రాయి, నాపరాళ్లు ఉండేవి. కొన్ని రాళ్ల మధ్యలో శ్రీస్వయంభు శివలింగం ప్రత ్యక్షమైంది. అట్టి శివలింగంపై ఒక ఆవు ప్రతినిత్య ం తన పొదుగు పెట్టి శివలింగంపై కారుస్తూ ఉండేది. అది గమనించిన పశువుల కాపరి, యాదవ గొల్లలు పరిశీలించగా శ్రీస్వ యంభు శివలింగం వెలిసి ఉన్నది. అట్టి లింగంపై ఆవు తన పాలతో స్వయంగా అభిషేకం చేస్తున్నట్లుగా కనపడుతుంది. అప్పటి కాకతీయ రాజులు ఇది తెలుసుకొ ని ఈ శ్రీస్వయంభు శివలింగంను అనేక పూజలతో ప్రతిష్టించి ఆలయ నిర్మాణం చేశారు. అప్పటి నుంచి నేటి వరకు ఈ ప్రాంత భక్తులంతా కూడా శంభయ్య, శం భిరెడ్డి, శంభమ్మ, శంభూరాణి, శివ, పార్వతమ్మ ఇట్లా స్వామివారి అమ్మవార్ల పేర్లనే ఎక్కువ మంది భక్తి శ్రద్ధలతో నమ్మకంగా తమ తమ సంతానమునకు పేర్లను పెడుతుండే వారు. ఇట్టి ఆలయంలో వెలిసిన శ్రీస్వయంభు శివలింగం క్రీ.శ. 1311లో వెలిసినపుడు సుమారు ఒక అడుగు ఎత్తులో మాత్రమే ఉండి ఆ శ్రీస్వయం భు శివలింగంపై పెద్ద సైజు బొట్టు ్టతో కనపడుతూ ఉండేది.



ఆనాటి నుంచి ఈనాటి వరకు సుమారు ఈ శివలింగం నుంచి ఒక అడుగు నుంచి 6 అడుగుల వరకు ఎత్తు పెరిగి 5 బొట్లు పూర్తి చేసుకొని 6వ బొట్టు కూడా పెట్టే విధంగా ప్రత్యక్షంగా కనపడుతుంది. అంటే శివపార్వతులు ఈ శివలింగంతో వెలిసిన నాడు అర్చకులు

ఒక బొట్టు మాత్రమే పెట్టేవారు. ఈనాడు ఆరు బొట్లతో ఆరు అడుగుల ఎత్తుతో ఈ భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా అతి గొప్పస్థాయిలో ఇక్కడ శివలింగం దర్శనం ఇవ్వడం ప్రత్యేక మహిమగా, ప్రత్యేక విశేషంగా భక్తులంతా చెప్పుకుంటున్నారు. ఆనాడు నిర్మించిన దేవాలయం, గర్భాలయం, కొంత శిధిలావస ్థకు చేరడం తో స్థానికంగా ఉన్న భక్తురాలు గుండ్లపల్లి చ ంద్రమ్మ తన భూమి, తన ఆస్తి మొత్తం అమ్మి నూతన గర్భాలయం నిర్మి ంచేందుకు సిద్ధమై అట్టి భూమి అమ్మిన డబ్బు లతో కొంత భక్తులు, కొంత ప్రభుత్వ సహకారంతో గర్భాలయాన్ని 1989లో గొప్పగా నిర్మించడం జరిగింది. తదుపరి ఈనాటి వరకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధు లు, స్థానిక పరిశ్రమలు, స్థానిక భక్తులు, దాతల సహకారంతో ఈ పవిత్ర ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా ఐదు రోజులపాటు అతి భారీ స్థాయిలో కళ్యాణోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, తిరునాళ ్ల జాతర, ఉమ్మడి రాష్ట్ర స్థాయిలో ఎద్దుల పందేలు, ఆటల పోటీలు, భజన కోలాటములు, భారీ స్థాయిలో 9 తొమ్మిది లైటింగ్ ప్రభలు, భారీ స్థాయిలో సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ జరుగుతూ ఉనా ్నయి. ఈ జాతరలో ప్రతి సంవత్సరం ఆలయ ప్రాంగణంలో, ఆలయ పరిసరాలలో వేలాది మిఠాయి దుకాణములు, బొమ్మల దుకాణములు, రంకుల రాట్నములు భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తారు. మార్చి 8నుంచి ఐదు రోజులపాటు జరుగు భారీ స్థాయి ఎద్దుల పందేలకు, ఉత్సవాల ఏర్పాట్లకు భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం నుంచి జాతర నిర్వహణకు, ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల ఏర్పాట్లకు రూ.కోటి నిధులను మంజూరు చేసి వెంటనే నిధులు మంజూరు చేశారు.

## సూర్యాపేట వార్త

అట్టి నిధులతో ఆలయంలో అనేక అభివృద్ధి కార్య క్రమాలు ముమ ్మరంగా జరుగుతునా ్నయి. ఈ పవిత్ర ఆలయాన్ని గొప్ప స్థాయిలో అభివృద్ధి చేసేందుకు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి దంపతులు కంకణం కట్టుకొని సిద్ధమయ్యారు. ఇంకా రాబోయే రోజుల్లో ఉత్తమ్ సహకారంతో, ప్రభు త్వ నిధులతో దేశంలోనే ఒక గొప్ప ఆలయంగా తీర్చిదిద్దే అవకాశం ఉన్నట్లుగా భక్తులంతా భావిస్తున్నారు. మార్చి 8నుంచి జరగబోయే మహా శివరాత్రి జాతరలో సుమారు 10లక్షల మంది భక్తులు పాల్గొంటారు. ఇట్టి జాతర ఏర్పాట్లను ఫిబ్రవరి మొదటివారం నుంచి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు వారం, వారం మేళ్లచెరువు వచ్చి జాతర ఏరా ్పట్లను సమీక్షిస్తూ అన్ని శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, జాతర కమిటి సభ్యులకు అనేక సలహాలు ఇస్తూ జాతర నిర్వహణ పట్ల, భక్తుల సౌకర్యాల పట్ల జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు కోదాడ డిపో నుంచి, హుజూర్‌నగర్ నుంచి, కృష్ణా జి ల్లా జగ్గయ్యపేట నుంచి, ఇంకా 10 డిపోల నుంచి ఆర్టీసి వారు భారీ సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఇదిగాక సమీపంలో గల మట్టపల్లి లక్ష్మి నర్సిం హస్వామి ఆలయం వద్ద, కృష్ణానదిపై నిర్మించిన నూతన బ్రిడ్జి దా ్వరా ఆంధ్రప్రదేశ్ నుంచి లక్షలాది మంది భక్తులు మట్టపల్లి ద్వారా కూడా వస్తుంటారు.

### పుణ్య క్షేత్రాలకు పుట్టినిల్లు మేళ్లచెరువు....

మండలకేంద్రమైన మేళ్లచెరువులో వెనుకటి రోజులనుంచే అనేక దేవాలయాలు వెలసి ఉనా ్నయి. అనేక దేవాలయాలకు పుట్టినిల్లుగా మేళ్లచెరువును భక్తులంతా చెప్పు కుంటారు. స్వయంభు శివాలయంతోపాటు వెనుకటి రోజుల్లో వెలమ దొరలు గొప్ప స్థాయిలో ఇక్కడ శ్రీలక్ష్మిసమేత



వెంకటేశ ్వరస్వామి ఆలయం నిర్మించారు. అట్టి ఆలయంలో మహా శివరాత్రి సందర్భంగా త్రిచ మహాసౌర అరుణ ద్వాదశ ఆవరణపూర్వక మహా సౌరయాగం కొనసాగుతుంది. ఇదిగాక రాష్ట్రంలో ఎక్కడ లేని విధ ంగా రాష్ట్రంలో ఎత్తయిన ఆంజనేయస్వామి విగ్రహం, ఆలయం భక్తులంతా కలిసి నిర్మించారు. ఇదిగాక గొప్ప స్థాయిలో అయ్యప్పస్వామి ఆలయం, లక్ష్మితిరుపత మ్మ ఆలయం, దుర్గాదేవి ఆలయం, రామాలయం, అరకల గణపతిసా ్వమి ఆలయం, గ్రామదేవతల ఆలయాలు, శ్రీషిర్డీ సాయిబాబా ఆలయం, ఆరోగ్య ఆంజనేయ సా ్వమి ఆలయం, ఇంకా అనేక పవిత్ర ఆలయాలతో మేళ్లచెరువు భక్తులతో ప్రతినిత్యం కళకళలాడుతూ ఉంటుంది. మహా శివరాత్రి సందర్భంగా మేళ్లచెరువు గ్రామం లో గల సుమారు 6వేల కుటుంబాల వారు ప్రతి ఇంటికి సున్నాలు కొట్టుకుంటూ, రంగులువేస్తూ ఇండ్ల నిండా బంధు మిత్రుల సందడితో మహా శివరాత్రి ఉత్సవా లను గొప్పగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు.

# తిరునాళ్ల జాతర నిర్వహణ పట్ల అన్ని శాఖల అధికారులు శ్రద్ధ చూపాలి

## జిల్లా అదనపు కలెక్టర్ బి.లత

**మేళ్లచెరువు మార్చి 5 ప్రభాతవార్త :** స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయప్రాంగణంలో మంగళవారం జరిగిన తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.లత మాట్లాడుతూ మార్చి 8నుంచి ఐదు రోజులు జరుగు కళ్యాణ మహోత్సవాల, బ్రహ్మోత్సవాల తిరునాళ్ల జాతర ఏర్పాట్లలో ప్రభుత ్వ అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. క్యూలైన్లు, ప్రభోత్సవ ఏర్పాట్లు, ఆటల పోటీలు, ఎద్దుల పందేల ఏర్పాట్లు, దుకాణముల ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు సమగ్రంగా పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో, పరిసరాలలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి కొరత లేకుండా చూడాలని, విద్యుత్ ఏర్పాట్లు స క్రమంగా ఉండాలని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా ఉంటూ తిరునాళ్ల జాతర కార్యక్రమాలను విజయవంతం అయ్యే విధంగా చూడాలని కోరారు. స్వామివారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి శాగంరెడ్డి పద్మ గోవిం దరెడ్డి, తహసిల్దార్ పోలేని జ్యోతితోపాటు పెద్ద సంఖ్యలో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



## వార్డు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి

మిర్యాలగూడ,మార్చి 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డులోని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో గల డ్రైనేజీలోని నీరు సక్రమంగా వెళ్లకుండా మురుగు నీరు రోడ్డుపైకి వస్తుండడంతో వార్డులోని పలువురు యువకులతో కలిసి మున్సిపల్ సిబ్బంది సహకారంతో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. వార్డులో డ్రైనేజీ,రహదారుల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో సమస్య



పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కమలాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉపేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి టార్గెట్‌లు పూర్తి చేయాలి

### పిడి కరుణాకర్

మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో రీసోర్స్‌పర్సన్‌లు తమకు కేటాయించిన శ్రీనిధి టార్గెట్‌లు పూర్తి చేయాలని మెప్మా పిడి కరుణాకర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని సుందరయ్య మున్సిపల్‌పార్క్‌లో మెప్మా రిసోర్స్‌పర్సన్ల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి మెప్మా పరిధిలో బ్యాంక్ లింకేజి, పిఎం స్వనిధి, స్వనిధిసే సమృద్ధి, పిఎం విశ్వకర్మ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. శ్రీనిధి రుణాల మంజూరు రీకవరీలో మిర్యాలగూడ వెనుకంజలో ఉందని టార్గెట్‌లు రీచ్‌కావాలని కోరారు. అదే విధంగా పట్టణ పరిధిలో ఇంటి పన్ను బకాయిలలో వడ్డీ మీద



90శాతం రాయితీపై ప్రజలందరికి తెలిజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా డిఎంసి శివాజీనాయక్, టిఎంసి బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివస్, వెంకటేశ్వర్లు, రిసోర్స్‌పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## గోడకూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో తమ స్వాధీనంలో ఉన్న భూమికి ఏర్పాటు చేసుకున్న ప్రీకాస్ట్(గోడ)ను కూల్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలి చోల్లేటి ఉష ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. స్థానిక ఇందిరమ్మకాలనీలో తమనకు ఉన్న భూమిలో సీతలమ్మగుడి ఉండగా లోపటికి జంతువులు రాకుండా గోడ కట్టుకున్నట్లు చెప్పారు. అయితే కాలనీకి చెందిన బొంగరాల ప్రశాంత్, మచ్చ రాకేష్‌తో పాటు మరికొందరూ దౌర్జన్యంగా గోడను కూల్చివేసి తన భర్త, కుమార్తె, అత్తను దూషించారని, తమను చంపుతామని బెదిరించాని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. గోడకూల్చిన నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## రూరల్ ఎస్ఐపై వేటు..ఎస్‌పి కార్యాలయానికి అటాచ్

మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఎస్ఐ గోపతి సతీష్ వ్యవహారశైలిపై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఇటీవల పలు కేసుల్లో అవినీతికి పాల్పడ్డాడు అంటూ జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు అందడంతో విచారణ చేపట్టిన అధికారులు నివేదికలు అందజేయడంతో సతీష్‌ను జిల్లా కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఎస్‌పి చందనాదీప్తి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనవరి 28న రూరల్ ఎస్ఐగా బాధ్యలు స్వీకరించిన సతీష్‌పై అతి తక్కువ వ్యవధిలో వేటు పడడం గమనార్హం.

## ఘనంగా క్షేత్రపాలకునికి పంచామృతాభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 5 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మివేణుగోపాలస్వామివారి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వారికి పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించినట్లు ఈవో ఎంపి లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధ సింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రేపు బహిరంగ వేలం

### ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మూడు ద్విచక్రవాహనాలకు ఈనెల 7న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన జిల్లా ఉన్నతాధికారుల అదేశాల మేరకు గురువారం 10గంటలకు జరిగే వేలంలో అసక్తి ఉన్న వారు పాల్గొనాలని కోరారు. అయన వెంట ఎక్సైజ్ ఎస్ఐ ఎల్.లావణ్యలున్నారు.

## అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న టిప్పర్ల పట్టివేత

### - ఒక్కొక్క టిప్పర్‌కు రూ.10 వేలు జరిమానా

### - అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు

చింతలపాలెం మార్చి 5 ప్రభాతవార్త



ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను సోమవారం అర్ధరాత్రి పట్టుకొని జరిమా నా విధించినట్లు చింతలపాలెం తహసిల్దార్ తుమ్మల సురేందర్‌రెడ్డి తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సిబ్బందితోకలిసి రెండు టిప్పర్లను పట్టుకొని రూ.10వేలు జరిమానా విధించినట్లు తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకు ం డా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనాలను సీజ్ చేసి మైనింగ్ శాఖకు అప్పజెపుతామని హెచ్చరించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

హుజూర్‌నగర్‌టౌన్‌మార్చి 5 ప్రభాతవార్త

అక్రమంగా ఇసుక రవాణా చేస్తు్న సీజ్ చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మంగళవారం చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఏఎస్ఐ లింగారెడ్డి తె లిపిన వివరల ప్రకారం పట్టణంలోని బ్లూకోల్ట్ సిబ ్బంది పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా ప్రభుత్వంనుండి ఎలాంటి అనుమతులు లేకుండా చిల్లేపల్లి మూసీ నుం డి అ క్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ నెం.టిఎస్ 29 టిఏ2200, ట్రాక్టర్ డ్రైవర్ పంగ శ్రీనుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింగారెడ్డి విలేకరులకు తెలిపారు.




## కురుమ సంఘం గ్రామ అధ్యక్షులుగా జూకంటి వెంకటేశం ఏకగ్రీవం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కురుమ హోడక్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బూరుగుపల్లి కురుమ సంఘం గ్రామ కమిటీ ఏర్పాటు చేసశారు. ఈ కమిటీలో పెద్ద కురుమ జూకంటి వీరయ్య, గౌరవ అధ్యక్షులు జూకంటి చెన్నయ్య, అధ్యక్షులు జూకంటి వెంకటేష్, ఉపాధ్యక్షులు జూకంటి నరసయ్య, కార్యదర్శి జూకంటి సిద్ధిరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి మాజీ సర్పంచ్ గౌర భక్కయ్య, రేగు సిద్ధులు, మండల కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. రేగు సిద్ధులు, మండల కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీని సత్కరించి అభినందించారు.

## గ్యాస్, కరెంట్ సబ్సిడీ దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక అధికారులు

### -మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ,మార్చి 5 ప్రభాతవార్త

ప్రజాపాలన పథకం అమల్లో భాగంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణకు వార్డుల వారీగా ప్రత్యేక అధికారులను నియమించినట్లు మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మంగళవారం తెలిపారు. ప్రజాపాలన పథకం కింద గ్యాస్, కరెంట్ సబ్సిడీ పొందగోరే లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణకు వార్డుల వారీగా సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. జె.శ్రీలత-1,2,3,4 వార్డులు(సెల్: 9989501220), శ్రీనివాస్-33,34,35,45 వార్డులు(9701385636), భవాని-5,15,16,17 వార్డులు ( ఎా ం ి ు ల ు ( ె స ల ్ : 8 3 2 8 4 2 9 7 2 7 ), సంధ్యారాణి-20,46,47వార్డులు(9676624383) తదితరులను సంప్రదించాలన్నారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ, మార్చి 5 ప్రభాతవార్త

జాతీయరహదారుల విస్తరణలో భాగంగా మిర్యాలగూడ టూ కోదాడ రోడ్డును (ఎన్ఎచ్-167)47 కిలోమీటర్ల అభివృద్ధి చేయడం పట్ల మంగళవారం ప్రధాని మోదీ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ.320 కోట్లతో రోడ్డు నిర్మించడం మోదీ వికసిత్‌భారత్ వికసిత్ తెలంగాణ లక్ష్యంలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి ఎడ్ల రమేష్‌కుమార్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, బిజెపి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, బిజెపి నాయకులు బంటు సైదులు, చిల్లంచర్ల అభి తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి కలలను నెరవేరుస్తున్న కాంగ్రెస్‌పార్టీ

## తీగల గిరిధర్‌రెడ్డి

నూతనకల్,5మార్చి,(ప్రభాతవార్త):

పేదింటి కలలను నెరవేరుస్తున్న కాంగ్రెస్‌పార్టీ అని తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిధర్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డిలు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలోభాగంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి విద్యుత్ బిల్లులను జీరో బిల్లులుగా చేసి లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేద ప్రజల కలలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకటయ్య, డిసిసి కార్యదర్శి, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయనయ, నాయకులు దేవిరెడ్డి నర్సి రెడ్డి,బండపల్లి సాగర్, జటంగి గణేష్,సామ ఉపేందర్,వాసు,జాకిర్,బాబురావు, నెల్లుట్ల మహేష్, విద్యుత్ శాఖ ఏఈ ప్రవీణ్‌కుమార్, విద్యుత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట వార్త

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

నూతనకల్,5మార్చి,(ప్రభాతవార్త):



విద్యార్థులు భవిష్యత్తుపై ఆసక్తిని పెంచుకొని ఏకాగ్రతతో చదవాలని,కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి పదవతరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని మండల పరిదిలోని పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు డి.శివయ్య అన్నారు.మంగళవారం కొత్త తండా గ్రామస్తుడు బానోతు శ్రీనునాయక్ పాఠశాలలోని 27మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు బహుకరించడంతోపాటు విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. దాత శ్రీను నాయక్‌ను ప్రధానోపాద్యాయులుశివయ్యతోపాటు సిబ్బంది సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయిని ఉపాద్యాయులు ఉమారాణి,కవిత, ఉప్పయ్య నాయక్,వెంకయ్య,పద్మావతి, మం జుల,శ్రీదేవి,సిఆర్పి రవీందర్, విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోడే వాసు

మోతె,5మార్చి,(ప్రభాతవార్త):



తెలంగాణ తెలుగు దేశం వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని నాగయ్య గూడెం గ్రామానికి చెందిన కోడే వాసు నియవి ంతులయ్యారు .మంగళవారం హైద్రాబాద్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన తెలుగదేశం తెలంగాణ వాణిజ్య విభాగం కార్యక్ర ˆమంలో ఏకగ్రీవంగా ఎను ్నకున్నట్లు తెలిపారు.ఈ సం దర్భంగా కోడే వాసు మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పటిష్ట పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వెలివేల దుర్గారావు,తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర కమిటి సభ్యులు,సీనియర్ నాయ కులు, వివిద పార్లమెంటు అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి: ఎస్ఐ

మోత్కూర్ (ప్రభాతవార్త):



పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూర్ పట్టణ కేంద్రంలో గత నెలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సెయింట్ ఆన్స్ పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ అభినందన సభ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అందరూ కూడా చైతన్యవంతంతో విద్యార్థి జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని వారు అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకొని లక్ష్యాలవైపు ప్రయాణించి ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్, డివైన్ స్కూల్ ప్రిన్సిపాల్ బాలరాజు, తెలంగాణ ఉద్యమం నాయకులు మర్రి అనిల్, సెయింట్ ఆన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియన్న, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం

(త్రిపురారం,5మార్చి,(ప్రభాతవార్త):



ప్రజా పంపిణి వ్యవస్థద్వారా పేదలకు అందవలసిన ప్రభుత్వ రేషన్ పక్కదారి పడుతున్న ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని శ్రీనివాస మోడ్రన్ రైస్‌మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం తెలుసుకుని,తమ సిబ్బందితో ఆ స్థలానికి వెళ్లి 35 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు.ఈ మేరకు మిల్లుకు, గుమస్తా యాదయ్యపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం మాట్లాడుతూరేషన్ బియ్య అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రజలందరూ సహకరించాలని,అలాంటి సంఘటనలు జరిగినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ

### -ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు సామేలు,బీర్ల

గుండాల(ప్రభాతవార్త):

మోత్కూరు మండల కేంద్రంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం స్వేచ్ఛ స్వాతంత్రం ఇవ్వడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిధులుగా ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలులు విచ్చేసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. తొలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనలో దొడ్డి కొమురయ్య త్యాగం ఎంతో గొప్పదని, ఆయన చరిత్ర చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నర్సింహ, ఉపాధ్యక్షుడు కుండే వెంకటేష్, సహాయ కార్యదర్శి చిగుళ్ల శ్రీను, కొల్లు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నోముల వెంకన్న, జిల్లా కార్యదర్శి దెందే యాదగిరి, బండ లింగయ్య మండల అధ్యక్షుడు అరిగే సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## మనస్థాపనికి గురై వృద్ధుడు ఆత్మహత్య

మాడ్గులపల్లి (ప్రభాతవార్త):

గత కొంతకాలంగా అనారోగ్యం సమస్యలతో ఇబ్బందులు పడుతూ మనస్థాపనికి గురైన వృద్ధుడు ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ కైగూరి నరేష్, స్థానికులు తెలిపిన ప్రకారం చిరుమర్తి గ్రామానికి చెందిన మండల మల్లయ్య(58)కు గత రెండేళ్ల క్రితం ఆపేండెక్స్ ఆపరేషన్ జరిగింది. తిరిగి మూడు నెలల క్రితం హెర్నియా శాస్త్ర కిత్స జరిగి ఆరోగ్యం క్షినిం అనారోగ్యం సమస్యతో తీవ్ర మనస్థాపనికి గురై ఇంట్లో ఎవ్వరు లేని మధ్యాహ్నం సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. మృతుని భార్య మండల జానమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## హిట్ అండ్ రన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

### -ఏఐటీయుసీలో చేరిన 40 మంది లారీ డ్రైవర్లు

గుండాల(ప్రభాతవార్త):



లారీ డ్రైవర్లకు శాపంగా మారిన హిట్ అండ్ రన్ నల్ల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో 40 మంది డ్రైవర్లు ఏఐటీయూసీలో చేరిన సందర్భంగా వారికి ఏఐటీయూసీ కండువాలు కప్పి సాదరంఆ యూనియన్ లోకి ఆహ్వానించారు. అనతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా దొండ నాగరాజు, ఉపాధ్యక్షులు గుంటి ఉపేందర్, ఎండి.అబ్బాస్, ప్రధాన కార్యదర్శి కాటం శ్రీశైలం, సహాయ కార్యదర్శులు ముక్కంల గురవయ్య, సూరారం సాయి, కోశాధికారి కుర్మేటి విక్రంతో పాటు 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు(ఎం) గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గట్టు చందు తండ్రి నర్సింహా(23) వృత్తి రిత్యా ట్రాక్టర్ డ్రైవర్ కావడంతో ఫిబ్రవరి 29న సాయంత్రం ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టి మరణించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కటుంబ పరిస్థితి తెలుసుకొని వారిని పరామర్శించి ఏనుగు కరుణాకర్ మమత రెడ్డి(దర్బార్ బార్) రూ.10వేలు సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

# పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించేందుకు కృషి

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**పాల్వంచ, మార్చి 5 – ప్రభాతవార్త:**
పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరపకపోవడం విచారకరమని, దీనిపై ఎన్నికల నిర్వహణకు తనవంతు కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీపీఎస్‌లో ఒక కొత్త యూనిట్ మంజూరుకు, బయ్యారంలో ఉక్కు కర్మాగారంకు బదులు పాల్వంచలో ఎన్ఎండీసీని తిరిగి తెరిపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి భద్రాచలం పర్యటన సందర్భంగా ఆయన దృష్టికి వీటిని తీసుకెళ్తానని అన్నారు. పాల్వంచలో వంద పడకల ఆస్పత్రి, డయాలసిస్ సెంటర్, కాకతీయ యూనివర్సిటీని జేఎన్‌టీయూగా మార్పు, సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటు ఏర్పాటు తదితర వాటిని సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐజిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, తహసీల్దార్ వినయ్, మున్సిపల్ కమిషనర్ స్వామి, జిల్లా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, పద్మజ, సుధాకర్, యర్రంశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం వాసికి డాక్టరేట్ ప్రదానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణానికి చెందిన రిటైరన్ట ఎస్సై గుజ్జు పుల్లదాస్ కుమారుడు గుజ్జు శివకృష్ణకు సాటిలైట్ ఇమేజ్నరీ ఎనాలసిస్ రంగంలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. చెన్నైలోని బీఎస్ అబ్దుర్ రెహమాన్ క్రెసెంట్ ఇన్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో డైరెక్టర్ జనరల్ సీఎస్ఐఆర్, సెక్రటరి డీఎస్ఐఆర్ డా.కలై సెల్వి చేతులమీదుగా పట్టా అందుకున్నారు. పరిశోధనల మీద ఆసక్తితో బీఎస్ అబ్దుర్ రెహమాన్ క్రెసెంట్ ఇన్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీలో పీహెచ్‌డీలో ప్రవేశం పొంది డా.ఎన్. ప్రకాష్ ఆధ్వర్యంలో సాటిలైట్ ఇమేజ్నరీ ఎనాలసిస్ రంగంలో పరిశోధన పత్రాలు ప్రచురించి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత గుజ్జు శివకృష్ణ మాట్లాడుతూ .. సాటిలైట్ ఇమేజ్నరీ ఎనాలసిస్ రంగంలో డాకరేట్ పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి తనిఖీ చేసిన డీఐవో

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండలంలోని ఎం పీ బంజర గ్రామంలో ఇంటింటా పల్స్ పోలియో కార్యక్రమానికి మంగళవారం జిల్లా ఇమ్యూనైజేషనల్ అధికారి డా.బీ.బాలాజీనాయక్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఇంటిని సందర్శించి 0 -5 సంవత్సరాలలోపు పిల్లలు ఎవరైనా ఉంటే చుక్కల మందు పొందకపోతే తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిందిగా పేర్కొన్నారు. ఎడమ చేతికి మార్కింగ్ చేయడం, వలస కూలీలను గమనించడం, పోలియోపై అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో నాగభూషణం, డా. ఎం.లక్ష్మీసాహితి, సీహెచ్‌వో ఎం.సత్యా మణి, సోమ్లం, హెచ్‌ఈవో రంగారావు పాల్గొన్నారు.

# ఉత్కంఠ భరితంగా సాగిన అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
పొదెం వీరయ్య యువసేన ఆధ్వర్యంలో భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న రాజీవ్‌గాంధీ మూడవ అంతరాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో మంగళవారం పర్ణశాల లెవెన్, ఫెస్టిసైడ్స్ లెవెన్, ఆర్ఆర్‌పీ లెజెండ్స్ జట్లు విజయం సాధించాయి. ముందుగా ఫెస్టిసైడ్స్ లెవెన్, నందన్ లెవెన్ జట్లు తలబడ్డాయి. నిర్ణీత 10 ఓవర్‌లలో ఫెస్టిసైడ్స్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 91 పరుగులు సాధించారు. నందన్ లెవెన్ జట్టు 10 ఓవర్‌లలో 7 వికెట్ల నష్టానికి 63 పరుగులు సాధించి ఓటమి పాలయ్యారు. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా గని ఎంపికయ్యాడు. మరొక మ్యాచ్‌లో వంశీ రాయల్స్, పర్ణశాల లెవెన్ జట్టుతో తలపడింది. ముందుగా వంశీ రాయల్స్ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 44 పరుగులు చేశారు. దానికి ప్రతీగా పర్ణశాల జట్టు 8 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 48 పరుగలు చేసి విజయం సాధించారు. పర్ణశాల జట్టులోని శివ 15 పరుగులు, శివరాం రెండు వికెట్లు తీశారు. ఈ జట్టులోని శివకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్




అవార్డు దక్కింది. వేరొక మ్యాచ్ ఆర్ఆర్పీ లెజెండ్స్, స్పైడర్ లెవెన్ జట్ల మధ్య జరిగింది. ఈ మ్యాచ్ ఆధ్యంతం చాలా ఉత్కంఠ భరితంగా సాగింది. చివరకు ఆర్ఆర్‌పీ లెజెండ్స్ జట్టు ఒక పరుగు తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆర్ఆర్‌పీ లెజెండ్స్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 68 పరుగులు సాధించారు. 69 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన స్పైడర్ లెవెన్ జట్టు 11 జట్టులోని అక్షయ సాయి 27 పరుగులు దేవాన్ 11 పరుగులు సాధించారు. ఆర్ఆర్‌పీ జట్టులోని నరసయ్యకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ కార్యక్రమంలో పొలమూరి బసవరాజు, తెల్లం నరేష్, కాపుల శ్రీను (ఏసు), అలీం, మణికంఠ పాల్గొన్నారు.

## 'అధికారి'పై ఇంటిలిజెన్స్ ఆరా..

**- 'వార్త' కథనానికి స్పందించిన అధికారులు**

**- రంగంలోకి దిగిన ఇంటిలిజెన్స్... కదలనున్న డొంక...**

**కొత్తగూడెం, మార్చి 5 – ప్రభాతవార్త:**
"సుజాతనగర్ రెవెన్యూ అదికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సదరు అధికారి చేస్తున్న వసూళ్లతో విస్తు చెందిన ప్రజలు ఈ అధికారి మాకొద్దుబాబోయ్ అంటూ చెప్తున్నారు... సదరు అధికారి సంతకానికో రేటు చొప్పున వసూలు చేయడం, అనుమతులు ఇచ్చే విషయంలో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు.. అంటూ 'ప్రభాతవార్త' దినపత్రికలో ఈ నెల 4వ తేదీన ప్రచురితమైన 'ఈ అధికారి మాకొద్దు' అనే కథనాన్ని ప్రచురితం చేశారు. ఈ కథనానికి ఇంటిలిజెన్స్ అధికారులు స్పందించారు. వెంటనే రంగంలోకి దిగారు. అసలు వాస్తవాలు ఏంటి.. సదరు అధికారి




వసూళ్లకు పాల్పడుతున్నారా.. లేదా... అవినీతి అక్రమాలు.. సంతకాలు చేసే విషయంలో సదరు అధికారి వ్యవహరిస్తున్న తీరు... తహసీల్దార్ కార్యాలయంలో అసలు ఏం జరుగుతోంది.. అనే విషయాలపై పూర్తిస్థాయిలో ఆరా తీయనున్నట్లు తెలుస్తోంది. సదరు అధికారికి ఎవరు సహకరిస్తున్నారు... కిందిస్థాయి సిబ్బంది సహాయ సహకారాలు ఎలా ఉన్నాయి... అసలు వాస్తవాలు ఏంటో తెలుసుకునేందుకు రంగం సిద్ధమైనట్లు అవగతమైంది. ఏది ఏమైనా కానీ సదరు అధికారి అక్రమ వసూళ్లకు అడ్డకట్ట పడనుందా... లేదా సదరు అధికారిపై కలెక్టర్ శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నారా అనే విషయాలు ఈ విచారణ నివేదిక తర్వాత తేలనున్నాయి.



# అర్హులందరికీ గ్యారెంటీ పథకాల లబ్ది చేకూరేలా చర్యలు

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**- ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా గ్యారెంటీ పథకాల డాక్యుమెంట్లు సేకరణ**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 5 – ప్రభాతవార్త:**
ప్రజాపాలన సేవా కేంద్రాల సాఫ్ట్‌వేర్‌పై జిల్లా, అడిషనల్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్‌శాఖ కార్యదర్శి, సీజీజీ హెడ్ చర్చించారు. అర్హులందరికీ ప్రభుత్వ గ్యారెంటీ పథకాల లబ్ది చేకూరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి విద్యుత్‌శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ హెడ్ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటు, సాఫ్ట్‌వేర్‌లో వివరాలు నమోదుపై కలెక్టర్లు, అధనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. కలెక్టర్‌తో పాటు డీఆర్‌డీవో పీడీ విద్యాచందన, జెడ్పీ సీఈవో ప్రసూనరాణిలు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి గ్యారెంటీ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ప్రతీ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అదే విధంగా మున్సిపాలిటీల్లో అవసరమైన మేర ప్రజాపాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వం 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఏఎల్‌పీ, టెక్నిషియన్, ఆర్‌పీఎఫ్, గ్రూప్ -డీ, ఎన్‌టీపీసీ), స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (సీజీఎల్, సీపీవో, సీహెచ్ఎస్ఎల్, ఎంటీఎస్, జీడీ కానిస్టేబుల్) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు ప్రిపరేషన్ కోసం అనుభవజ్ఞులైన నిపుణులచే అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున 10వ తరగతి, ఆపైన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ నెల 7వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల గిరిజన భవనం నందు హాజరుకావాలని ఆయన అన్నారు. ఎక్కువ సంఖ్యలో గిరిజన నిరుద్యోగ యువత ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే అసిస్టెంట్ లోకో పైలెట్ రైల్వే ఉద్యోగాలకు ధరకాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆధార్‌కార్డు, కులం ఆదాయం, ఏఎల్‌పీ రిజిస్ట్రేషన్ చేసుకున్న పత్రాలతో ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు ధరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు భవిత సెల్, ఐటిడిఏ భద్రాచలం 6302608905,8143840906 ఫోన్‌నెంబర్‌లను సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు.

## ఐటిడిఏ పీవోను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఆర్డీవో

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన కొల్లు దామోదర్‌రావు మంగళవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. ఈ సందర్భంగా పీవో ఆర్డీవోను అభినందిస్తూ గిరిజన గ్రామాల్లో రెవెన్యూకు సంబంధించిన ఏమైనా భూ సమస్యలు గానీ, గిరిజనులు భూ సమస్యలు ఏమైనా ఉంటే గిరిజనులకు ఇబ్బంది కలుగకుండా తప్పనిసరిగా పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని ఆర్డీవోకు సూచించారు.

# మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన సోమప్ప దేవాలయం

## - ఈనెల 6 నుంచి 8 వరకు శివరాత్రి ఉత్సవాలు
## - సర్వం సిద్ధం చేసిన ఆలయ కమిటి

*నేరేడుచర్లటౌన్ మార్చి 5 ప్రభాతవార్త*

కాకతీయులు, రెడ్డిరాజులచే పూజలందుకున్న చారిత్రాత్మక నేరేడుచర్ల మండలంలోని సోమవరం గ్రామపంచాయితీ పరిధిలోని సోమప్ప దేవాలయం మహా శివరాత్రి ఉత్స వాలకు సర్వం సిద్ధం చేశారు. ఈనెల 8వ తేది మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 6 నుండి 8 వరకు మహా శివరాత్రి ఉత్స వాలు అత్యంత వైభవంగా,ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్ లోడంగి లక్ష్మయ్య, డైరెక్టర్లు పెండెం సైదులు, మాలోతు బాలామణి, పగిడిమర్రి సోములు, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రిలు స్థానిక నేరేడుచర్ల, మిర్యాలగూడ దాతల సహకారం, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల చేయూ తతో ఆలయానికి, ప్రహరీగోడకు, ద్వారాలకు, మంటపానికి రంగులు వేశారు. ఆలయ పరిసర ప్రాంతం మొత్తం శుభ్రం చేశారు. సమీపంలో ఉన్న మూసీ నదిలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులు ఎండవేడిమి తట్టుకోవడానికి షామియానాలు వేశారు. ఇటీవల తహసిల్దార్ సురబి సైదులు శివరాత్రి ఉత్స వాల ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ, పంచాయితీరాజ్‌శాఖ, ఎక్సైజ్, ట్రా న్స్ కో తదితర శాఖలు ప్రత్యే క శిబిరాలు ఏర్పాట్లు చేస్తున్నారు. నేరేడుచర్ల ఎస్ఐ రవీంద్రనాయక్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా బందోబస్తుకు ఏర్పా ట్లు చేశారు. మహా శివరాత్రి ఉత్స వాల సందర్భంగా మూడు రోజులపాటు సుప్రభాతం, రుద్రాభిషేకం , ధ్వజారోహణ, రుద్రహోమ ం, 6 శివలింగాల సం ప్రోక్షణ, మహా నైవేద్యం, నీరాజన మంత్రపుష్పం, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, సహస్రలింగార్చన, నవగ్రహహోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి ఏ ర్పాట్లు చేశారు.

సోమప్ప చరిత్ర....సోమప్ప దేవాలయంలో ఉన్న ఈ స్వామికి భృగుమాలిక సోమేశ్వరుడు అనే పేరు కూడా ఉంది. పూర్వీకుల కథనం ప్రకారం భృగుడు అంటే శుక్రాచార్యుడు,మూడు లోకాలలో రుషులు సమావేశమై బ్రహ్మ, విష్ణు, శివుడులలో ఎవరు గొప్ప అని చర్చించుకొని రుషులందరు కలిసి నిర్ణయించే అధికారం శుక్రాచార్యులకు అప్పగించారు. శుక్రాచార్యులు బ్రహ్మ, శంకరుడిని పరీక్షించడానికి వెళ్లగా ఆయనను గమనించలేదు. దీంతో ఆగ్రహించిన శుక్రాచార్యుడు బ్రహ్మను పూజలకు నోచుకోడని శంక రుడిని శివలింగంగా పూజలు జరుపుకుంటారని శపించాడు. విష్ణువు దగ్గరకు వెళ్లగా విష్ణువు శుక్రాచార్యుడిని గమనించినప్పటికీ గమనించనట్లు నటించగా లక్ష్మిదేవి ఆ యన వక్షస్థలం మీద ఉండగా శుక్రాచార్యుడు ఆయనను వక్షస్థలంపై తన్నినట్లు పురాణాలు చెపుతున్నాయి.





అపుడు విష్ణువు శుక్రాచార్యుడు వద్దకు వచ్చి తనను తాకి న పాదాలు ఎంత నొప్పి పుట్టా యోనని పాదాలు ఒత్తుతూ పా దా నికి ఉన్న మూడవ కన్నును నొక్కగా శుక్రాచార్యుడిలో ఉన్న అహం తొలిగిపోయి తాను శపించి చేసిన తప్పులను గమనించి జపమాలతో లోకసంచారం చేస్తుండగా జపమాల జారి నేలపై పడింది. జపమాలను ఆకర్షించిన భూమిని అత్యంత పవి త్ర స్థలంగా భావించి తనకు ఇష్టదైవమైన శివుడిని లింగ రూపంలో ప్రతిష్టి ంపజేశారని అందుకే ఈ స్వామి కి భృగుమాలిక సోమేశ్వరుడు అనే పేరు వచ్చిందని చెపుతా రు. ఈ దేవాలయానికి మరో ప్రత్యేకత ఉంది. శివుని ఆరాధన రూపమైన లింగాలు ఈ ఆలయంలో మూడు ఉన్నాయి. అవి గర్భగుడికి ఎదురుగా ఉన్నాయి. ఆరు బయట ఒక లింగం ఉంది. భృగుమహర్షి ఇక ్కడ శివరూపాన్ని ప్రతిష్టించడం కోసం కాశీ నుండి పవిత్ర లింగాన్ని తెపి ్పంచాలని అక్కడకు మనుషులను పంపాడు. ప్రతిష్ట సమయానికి కాశీ నుండి రావలసిన శివలింగం అందకపోవడం, ముహూర్తకాలం దాటడం ఇష్టం లేని మహర్షి వంటకాలలో బ్రాహ్మణ సంతర్పణ కోసం విని యోగించే గోధుమ పిండిని లింగరూపంలో గర్భగుడిలో ప్రతిష్టించడం వలన ఈ శివలింగం తెల్లగా ఉందని చెపుతారు. ఇంతలో కాశీ నుండి శివలింగం రావడం , దీ నిని గర్భగుడికి ఎదురుగా ప్రతిష్టించారని పురాణాలు చెపుతున్నాయి. గతంలో మహా శివరాత్రి ఉత్స వాలు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ జరగని విధంగా ఈ ఆలయం లో సుమారు నెలరోజుల పాటు జరిగేవి.

# విద్యార్థుల సౌకర్యార్థం తాగునీటి క్యాన్ల పంపిణీ

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 5 ప్రభాతవార్త*

వేసవికాలంలో విద్యార్థులకు ఎండల వలన త్రాగునీటి అవసరాల కోసం మంచినీటి క్యాన్లను పంపిణీ చేస్తున్నట్లు ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 50 ప్రభుత్వ పాఠశాలల్లో రూ.20 వేలతో 50 లీటర్ల నిల్వ ఉన్న ప్లాస్టిక్ క్యాన్లను ఎంఈవో సైదానాయక్ ద్వా రా పంపించారు. ఈ సందర్భంగా ఎంఈవో సైదానాయక్ సొసైటి సభ్యులు మాట్లాడుతూ పేద వర్గాలు చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ మంచినీటి క్యా న్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్య క్రమంలో ఓపెన్ ఐస్ సొసైటి సభ్యులు సులువ శ్రీను, రణబోతు శ్రీనివాసరెడ్డి, మట్టపల్లి రవీందర్, సాలూరి అంజయ్య, హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,



మాబాషా, షర్మిళ,నరి ్సంహారావు, సైదులు, నాగేశ్వరరావు, బాబు, మరియు జనచైతన్య ట్రస్ట్ పినపరాళ్ల వంశీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## - ఎంపిపి గోపాల్

*పాలకవీడు మార్చి 5 ప్రభాతవార్త*

పాలకవీడు మండలంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎంపిపి భూక్యా గోపాల్ అన్నారు. మంగళవారం మండలంలోని ముసొద్దుసింగారం గ్రామ ంలో ఎన్ఆర్ఈజిఎస్ నుండి మంజూరైన రూ.25 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌తో కలిసి ప్రారంభించిన సందర్భంగామాట్లాడారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి, శాసనసభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో నిధులు మంజూరుకాగా పనులుచేపట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో గ్రామాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. నిధులు మంజూరు చేసి మండల అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కి మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, ఎంపిటిసి దొంగల వెంకటయ్య, నాయకులు గుత్తికొండ భూపాల్‌రెడ్డి, బూసిపల్లి వెంకటరెడ్డి, తీగల శేషిరెడ్డి, చింతలచెరువు కోటయ్య, రావుల కోటయ్య, బోయబోయిన భిక్ష ం, సైదిరెడ్డి, లాలు, రాజ, బుడే, హిమాన కోటయ్య, సైదులు, అభి, రవీందర్‌రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.






# శ్రీస్వయంభు ఆలయ చైర్మన్‌గా చాగంరెడ్డి శంభిరెడ్డి

*మేళ్లచెరువు మార్చి 5 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస ్వయంభు శంభులింగే శ్వరసా ్వమివారి ఆలయ ప్రాంగణంలో మంగ ళవారం జరిగిన ధర్మకర్తల సవ ూవేశంలో ఆలయ చైర్మన్‌గా చాగం రెడ్ ్డి శంభిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ కార్య క్రమంలో ధర్మ కర్తలు ఒరుగంటి నర్సి ంహారావు, కవ ్ంతం శ్రీనివాసరావు, గుగులోతు ప ద్మ, కొంకపాక శివ విష్ణువర్ధనశర్మ, మామిడి గణేష్, చాగంరెడ్డి గోవిందరెడ్డి, కర్నాటి సత్యనారాయణరెడ్డి, పందిరి నాగిరెడ్డి, భావన వెంకటేశ్వరరావు, పసుపులేటి శంభయ్య, మున్నూరువెంకటేశ్వర్లు, చినపంగు చినబాబు, సుంకరబోయిన చందర్‌రావు, ఉప్పతల్ల శంకర్, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సి ంహారెడ్డితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, జాతర కమిటిల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాలే లక్ష్యం

## - జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య

*నేరేడుచర్లటౌన్ మార్చి 5 ప్రభాతవార్త*



గ్రామాలలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి, హుజూర్‌నగర్ శాసనసభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు జడ్‌పిటిసి రాపోలు నర్స య్య అన్నారు. ఆయన మంగళవారం నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకంద్వారా మంజూరైన రూ.25 లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, వైద్య సౌకర ్యం తదితర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు వెంకట సైదులుయాదవ్, మాగంటి జయమ్మ, జొన్నలగడ్డ చినసైదులు, పడిగపాటి సైదిరెడ్డి, జలీల్, కర్నె సైదిరెడ్డి, గోపాల్‌రెడ్డి, కుర్రి శ్రీను, నన్నెపంగ శ్రీను, బుర్రి శ్రీను, ఆర్కె, అంకుష్, సునీ ల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం చేస్తున్న బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు శేషిరెడ్డి

*పాలకవీడు మార్చి 5 ప్రభాతవార్త*



పాలకవీడు మండలం ఎల్లా పురం గ్రామంలో ఇటీవల అనారోగ్యకారణంతో మరణించిన నెమ్మది సుజాత సైదులు కుటుంబానికి మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ యూ త్ అధ్యక్షులు తీగల శేషిరెడ్డి, మరియు గ్రామ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నెమ్మది సుందరయ్య, చిట్టిబాబు, మహేష్, సైదులు, ప్రతాప్, వంశీ, బన్నీ, నవీన్, పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు.




# సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను విజయవంతం చేయండి

### -ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు జయపాల్ నాయక్



తుంగతుర్తి, మార్చి 5 ప్రభాతవార్త: ఈనెల 10వ తేదీన మండల కేంద్రంలోని సిరి పంక్షన్‌హాల్‌లో జరగబోయే శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని రా ష్ట్ర అధ్యక్షుడు జయపాల్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట జయంతి వేడుకలను పురస్కరించుకుని గిరిజన సంఘం నాయకులతో కలిసి చలో తుంగతుర్తి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయపాల్ నాయక్ మాట్లాడుతూ ఆడబిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం వారు చేసిన కృషి గొప్పదని ఆయన సేవలు కొనియాడారు. తన ప్రజలను బయట ప్రపంచం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంతు సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి విశ్వవ్యాప్తంగా ఉన్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని అన్నారు. మొట్టమొదట సారిగా మండల కేంద్రంలో జరుగుతున్న ఈ జయంతి కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గిరిజనులు, ప్రజాప్రతినిధులు, గిరిజన ఉద్యోగులు, యువతి, యువకులు ఇతర ప్రజాప్రతినిధులు, బంజారా కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ మండలాధ్యక్షులు అంబటి రాములు, ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు నాగునాయక్, జిల్లా అధ్యక్షులు వెంకన్ననాయక్, నియోజకవర్గ అధ్యక్షులు సోమ్లానాయక్, జిల్లా నాయకులు ధారాసింగ్ నాయక్, వెంకన్న, కిషన్‌నాయక్, నూతనకల్ అధ్యక్షుడు శ్రీకాంత్‌నాయక్, తిరుమలగిరి అద్యక్షుడు కిట్టునాయక్‌తో పాటు సీనియర్ నాయకులు హేమనాయక్, ధారాసింగ్, లింగనాయక్ తదితర గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బహుజన మహాసభను విజయవంతం చేయండి

### యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సింహాద్రి యాదవ్



తుంగతుర్తి, మార్చి 5 ప్రభాతవార్త: బహుజన రాష్ట్ర మొదటి మహాసభను విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ మెంతబోయిన సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. తుంగతుర్తి మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో దళిత బహుజన విప్లవోద్యమ నిర్మాత కా మ్రేడ్ మారోజు వీరన్న స్తూపం వద్ద మహాసభలకు సంబంధించి బహుజన మహాసభ రాష్ట్ర నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న పబ్లిక్ పంక్షన్ హాల్‌లో మారి ్చ 10న బహుజన రాష్ట్ర మొదటి సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు పార్టీ రాష్ట్ర జాతీయ నాయకులతో పాటు మంత్రి సీతక ్క హాజరు కానున్నారని వెల్లడించారు. మారోజు వీరన్న రూపొందించిన కులవర్గ సిద్ధాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుని ఐడెంటిటీ, ఫెడరేష్, కాని ్ఫడరేషన అనే మూడు అంచల నిర్మాణ పద్దతిలో బహుజనులను ఐక్యం చేసి రాజ్యాధికారాన్ని సాధించే లక్ష్యంతో బహుజన మహాసభను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇట్టి సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్‌యాదవ్, బుడిగె మల్లేష్‌యాదవ్, బత్తుల వెంకన్న, మాంద్ర మల్లయ్యయాదవ్, జిల్లా నాయకులు పగలగాని సాగర్, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వదలగాని సుదర్శన్, వర్ధెల్లి రాము, తోట్ల శంకర్, ఒరు ్ప ఎల్లయ్య, ఉప్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా

### -అన్ని రకాలుగా అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా
### -ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతాం
### -దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



కొండమల్లేపల్లి, మార్చి 5 ప్రభాతవార్త: కొండమల్లేపల్లి మండల పరిధిలోని మంగళవారం రోజున నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పలు తండాలు, గ్రామాలల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కొలుముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని మంత్ర్య తండాలో 5లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, చెన్నారం తండాలో 5లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం, గణ్యానాయక్ తండాలో, కేశ్యతండాలో సీసీ రోడ్డు పనులు,, కొండమల్లేపల్లి పట్టణంలో జిలా ్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు అదనపు గదులు, భవన నిర్మాణం, ప్రాథమిక మండల పరిషత్ పాఠశాలలో మూడు అదనపు గదుల భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. అంతేకాకుంఠ నల్లగొండ రోడ్డులో 20లక్షల రూపాయలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. అనంతరం వర్ధమానిగూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, చింతకుంట్ల గ్రామంలో 10లక్షల రూపాయలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు, కొర్ర తండాలో 5లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పసునూరి సరస్వతి, రఘూమారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కోఆప్షన్ సభ్యులు సీరాజ్‌ఖాన్, ఎంపీటీసీలు రమావత్ రాణిరాజునాయక్, రమావత్ జగన్‌నాయక్, చెన్నగోని శివగౌడ్ , మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, రమావత్ రవినాయక్ పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు



గుండాల మార్చి 5 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండగడవ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి పరశురాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. 2006-07 బ్యాచ్‌కు చెందిన అతని స్నేహితులు కుటుంబానికి అండగా నిలవాలన్న ఆలోచనతో తలా కొంత వేసుకుని రూ.30వేలు సేకరించి మంగళవారం పరశురాం కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు కూరెళ్ల రమేష్, కూరెళ్ల విష్ణు, చుక్క అశోక్, కూరెళ్ల పరమేశ్వరి, కూరెళ్ల నరేష్, బొడ్డు యాదగిరి, బందెల రవి, లగ్గాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ హాస్టల్‌లో ఏటీడీవో లక్ష్మారెడ్డి ఆకస్మిక తనిఖీ

పెద్దవూర, మార్చి 5 ప్రభాతవార్తం:



మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల, ఎస్టీ రెగ్యూలర్ హాస్టల్‌లో ఏటీడీవో కె.లక్ష్మారెడ్డి ఆకస్మికంగా మంగళవారం తనిఖీ నిర్వహించారు. గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశానుసారం జీపీఎస్ ట్యాబ్ బేస్డ్ అటెండెన్స్ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ హాజరు పట్టికలో మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం డి.బాలాజీ, వార్డెన్ కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు రాంరెడ్డి, షబ్బీర్, కృష్ణ, శ్రీనునాయక్, సైదులు, శాంతి, షాహిద్‌బేగం, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# చామలకు ఎంపీ టికెట్ ఇవ్వాలి



గుండాల ప్రభాతవార్త: టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని యువజన కాంగ్రెస్ నాయకులు చిప్పలపల్లి మహేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ ఇస్తే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

గుండాల ప్రభాతవార్త:



అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని కొన్ని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం లేక ఫ్యాన్లు తిరగక చిన్నారులు ఇబ్బంది పడుతున్నట్లు ఎస్ఎఫ్ఐ నిర్వహించిన సర్వేలో వెల్లడైందన్నారు. కరెంటు వసతి లేని అంగన్వాడీ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఎలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు.

## మహిళ సాధికారతే లక్ష్యం

ఆలేరు,ప్రభాతవార్త:



మహిళ సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా మహిళా సాధికారత బృందం మనీషా, సూపర్వైజర్ ఉమారాణిలు అన్నారు. జిల్లా మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ సాధికారత కేంద్రం బృందం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వాఓత్సవాలు మూడవరోజు వేడుకల పురస్కరించుకొని మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోటీలు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు, పాటల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సదిక, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినాయక్, ఇంగ్లీష్ ప్రొఫెసర్ రేవతి, అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలేరు బీజేపీ
## పట్టణ అధ్యక్షుడు రేసులో 11 మంది

-మండల అధ్యక్షుడి రేసులో 8 మంది

ఆలేరు,ప్రభాతవార్త:

ఆలేరు పట్టణ కేంద్రం భారతీయ జనతా పార్టీ పట్టణ, మండల అధ్యక్ష పదవి కాలం ముగిసిపోవడంతో మంగళవారం స్థానిక కమలమ్మ జనార్ధన్ ఫంక్షన్ హాల్‌లో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ అధ్యక్షతన సమావేశంలో ఎన్నికల నిర్వహణ అధికారిగా కానుకంటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణ చివరి వరకు పట్టణ అధ్యక్షుడు పదవికి 11 మంది పోటీలో ఉండగా, మండల అధ్యక్షుల అధ్యక్ష ఎన్నికల అధికారిక ఫకీర్ రాజేందర్ రెడ్డి పర్యవేక్షణలో మండల అధ్యక్ష పదవికి 8 మంది పోటీలో ఉండగా పూర్తి వివరాలు జిల్లా పార్టీ నాయకత్వానికి వివరించి నివేదిక సమర్పించినట్లు, తర్వాత నిర్ణయం జిల్లా పార్టీ తీసుకోనున్నట్లు ఎన్నికల అధికారులు కనుగొంటి శ్రీనివాస్ రెడ్డి, ఫకీర్ రాజేందర్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి
## శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 5 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చె న్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేళ్లచెరువు మహా శివరాత్రి జాతరకు
## నీటి సరఫరాకు ఏర్పాట్లు

మఠంపల్లి మార్చి 5 ప్రభాతవార్త

మహా శివరాత్రి సందర్భంగా మేళ్లచెరువులో జరగనున్న జాతరకు వచ్చే భక్తులకు నీటి సౌకర్యంకోసం గుండ్లపల్లి లిప్ట ద్వారా నీటిని విడుదల చేసేందుకు మంగళవారం ఇరిగేషన్ అధికారులు మఠంపల్లి మండలంలోని గుండ్లపల్లి లిప్టను పరిశీలించారు. జాతరకు నీటిని విడుదల చేసేందుకు మైనర్ రిపేర్లు ఉంటే త్వరితగతిన పూర్తి చేసేందుకు పనులు చేపట్టారు. ఇరిగేషన్ ఎస్ఈ నర్సింహారావు, ఈఈ శ్రీనివాస్, డీఈ భిక్షం పనులు జరుగుతున్న తీరును పరిశీలించి మాట్లాడుతూ ఇరిగేషన్‌మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు లిఫ్ట్ మరమ్మతులు పూర్తి చేసి ఈనెల 5వ తేదినుండి జాతర ముగిసేంత వరకు మేళ్లచెరువుకు లిఫ్ట్ ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. వారి వెంట పలువురు అధికారులు, నాయకులు ఉన్నారు.



## పట్టువదలని విక్రమార్కుడు
## యనగందుల వెంకటనారాయణ

నూతనకల్,5మార్చి,ప్రభాతవార్త:



గత 24 సంవత్సరాలనుండి టీచర్ ఉద్యోగం కోసం పోరాడుతూ ఎన్నో కష్టాలను ఎదుర్కొని వాటిని అధిగమిసూనత తన కుటుంబాన్ని పోషించుకుంటూ ప్రైవేటు ఉద్యోగిగా పని చేసూనత పట్టవదలని విక్రమార్కుడిలా చదివి చివరకు టీజిటీ ఉద్యోగాన్ని తన సొంతం చేసుకున్నారు. మండల కేంద్రానికి చెందిన యనగందుల వెంకటనారాయణ ఒక వైపు తన భార్యపిలల్లలు, తల్లిదండ్రులను కుటుంబాన్ని పోషించుకుంటూ, మరో వైపు కష్టపడి చదువుతూ ముందుకు వెళుతున్న తరుణంలో కరోనా రావడంతో పాఠశాలలు నడవకపోవడంతో జీతం లేక కుటుంబాన్ని పోషించుకోవడం కోసం కొట్టు కొట్టు తిరుగుతూ కిరాణా సమానులు,టివిఎస్ ఎక్సెల్ బండిపై అమ్ముతూ,మొక్కవోని శ్రమతో శ్రమిస్తూ నేటి యువతతో పోటీ పడుతూ సుమారు 48 సంవత్సరాల వయసులో ఉద్యోగాన్ని సాధించి యువతకు ఆదర్శంగా నిలిచాడు.చదవాలనే పట్టుదల ఉండాలేగానీ దానికి వయసు, పేదరికం అడ్డు కాదని నిరూపించి చూపించాడు. తాను సాధించిన ఈ విజయానికి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, చిన్ననాటి స్నేహితులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లాకు రానున్న మందకృష్ణ

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాకు రానున్నారు. భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్న భువనగిరి పార్లమెంటరీ స్థాయి సన్నాహక సమా వేశానికి ముఖ్యఅతిధిగా హాజరు కానున్నట్లు మంగళవారం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ తెలిపారు. అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ కోరారు.

## మంత్రి శ్రీధర్‌బాబు దంపతుల కోసం
## ప్రత్యేక పూజలు

మంథని - ప్రభాతవార్త



మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వివాహ వార్సికోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ లావణ్య దంపతులు మంగళవారం స్థానిక మహాగణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సీనియర్ ఐఏఎస్ అధికారిణి శైలజయారామయ్యర్ దంపతుల పేరుపైన వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సిసి రోడ్డు,వాటర్‌ప్లాంట్ పనులు ప్రారంభం

మంథని- ప్రభాతవార్త



మంథని మండలం ఆరెంద గ్రామపంచాయితీ పరిధిలో రూ.15లక్షలతో నిర్మించే సిసి రోడ్డును అదేవిద:గా రచ్చపల్లి గ్రామంలో రూ.8లక్షలతో నిర్మించే వాటర్ ప్లాంటును కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మంథని ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నాడని రాబోయే రోజుల్లో మంథనిని అభివృద్దిలో అగ్రబాగాన నిలబెడుతాడని వారు అన్నారు. అదేవిదంగా మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశంతో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపిటిసి పెండ్రు చైతన్య ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరక్టర్ ప్రభాకర్, మాజీ వైస్ ఎంపిపి జనగామ నర్సింగరావు, రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీజీటీగా ఎంపికైనా సంధ్యరాణి

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దర్శనాల సంధ్యరాణి టీజీకికి ఎంపికైంది. ఇటీవల విడుదలైనా గురుకుల ఉపాధ్యాయుల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంధ్యరాణి టీజీటీ మ్యాథమెటిక్స్ మహాత్మ జ్యోతిబాపులే సొసైటిలో ఉద్యోగం సాధించింది. 2017లో గురుకుల ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసినప్పటికి, కొద్దిగాలో ఉద్యోగం తప్పిపోవడంతో, మరోసారి పది నెలల చంటి పాప ఉన్నప్పటికి, కష్టపడి టీజీటీగా ఎంపికైంది. ఉద్యోగం సాధించిన సంధ్యరాణికి మాజీ సర్పంచ్ మంతెన సంతోష్‌తో పాటు స్థానికులు అభినందించారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి
## నిధుల వెల్లువ

కోనరావుపేట,ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో పాత పోచమ్మ ఆలయంలో స్థానంలో నూతన ఆలయ నిర్మాణానికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. గ్రామానికి చెందిన శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో రూ.51,111లు, ముదిరాజ్ సంఘం రూ.33వేలు, రజక సంఘం ఆధ్వర్యంలో రూ.30016లు ఆలయ కమిటి సభ్యులకు నగదును అందజజేశారు. అదేగ్రామానికి చెందిన వీరబోయిన పర్శరాములుయాదవ్ రూ.5011లు ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని చల్లంగా చూసే అమ్మవారి ఆలయ నిర్మాణంలో పాలు పంచుకోవడం అదృష్టంగా బావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రవీణ్, కుల సంఘాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# మట్టిని తరలిస్తున్న టిప్పర్లు సీజ్

## వార్త కథనానికి స్పందన





**నూతనకల్, 5మార్చి,ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెంకేపల్లి,యడవెల్లి గ్రామాల మధ్య గల కొండ గుట్టలను చదును చేస్తామని చెప్పి రైతులను మభ్యపెట్టి మట్టి దందా చేస్తుండటంతో "జోరుగా సాగుతున్న మట్టి దందా' ' అనే శీర్షికతో మంగళవారం వార్త దిన పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు మట్టిని తరలిస్తున్న ప్రదేశానికి వెళ్లి మూడు టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసి ,ఆ టిప్పర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆర్ఐ ప్రసాద్ తెలిపారు.వారి వెంట రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

**మునుగోడు, 5మార్చి,ప్రభాతవార్త:** ఓటరు జాబితా శుద్ధీకరణలో భాగంగా జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని
జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె మునుగోడు మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా మునుగోడు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ధరణి వెబ్ సైట్‌లో ధరఖాస్తులను ,ఫైల్స్ నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి తహసీల్దార్‌కు,సిబ్బందికి తగు సూచనలు చేశారు.మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి అక్కడే ఉన్న బిఎల్‌ఓలతో ముఖాముఖి మాట్లాడారు.ఓటరు జాబితాలో సవరణలో భాగంగా చనిపోయినవారి పేర్లు తొలగింపు,శాశ్వతంగా వలస వెళ్లినవారు,అలాగే చిరునామా మార్పు తదితర సవరణలన్నింటినీ సరిగా చేసింది లేనిది అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఓటరు జాబితా శుద్ధీకరణ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అనంతరం గుండ్లోరి గూడెంలో పోలింగ్



కేంద్రాన్ని తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్,ఆర్డీవో డి.సుబ్రమణ్యం, మునుగోడు తహసీల్దార్ నరేందర్,డిప్యూటి తహసీల్దార్ నరేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు,సర్వేయర్ జ్యోతి,తదితరులు ఉన్నారు.

# రాజకీయాలకతీతంగా సంక్షేమ అభివృద్ధిలో పాలు పంచుకోవాలి

### ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**గుండాల, ప్రభాతవార్త:** రాజకీయ పార్టీలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేయాలని ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా జడ్పిటిసిలు, ఎంపీపీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఏ పార్టీ అయినా ప్రజల సమస్యల పరిష్కారంలో కలిసి కృషి చేయాలని, గ్రామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. వేసవి వచ్చినందున త్రాగునీటికి అధిక ప్రాధాన్యతనివ్వాలని, ప్రజాప్రతినిధులు అధికారుల భాగస్వామ్యంతో నీటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు. మిషన్ భగీరధ నీళ్లు సక్రమ సరఫరా కావాలని, మిషన్ భగీరథ ఇంజనీర్లను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పది కోట్లు మంజూరు చేసిందని, అందులో ముఖ్యంగా 2 కోట్లు త్రాగునీటికి కేటాయించడం జరిగిందని, గ్రామాలలో పైప్ లైన్లను పరిశీలించాలని, అవసరమైన చోట వెంటనే మరమ్మత్తులు పూర్తి చేయాలని, ఆలేరు, భువనగిరి, జనగాం 16 కిలో మీటర్ల పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైన చోట బోర్లను లీజుకు తీసుకోవాలని సూచించారు. వారం రోజుల్లో మండలాల వారిగా సంబంధిత శాఖలు సమావేశమై తీసుకోవాల్సిన చర్యలను రూపొందించుకొని క్షేత్రస్థాయిలో ఇబ్బందులను తొలగించాలని ఆదేశించారు. ట్యాంకులతో క్లోరినేషన్ చేపట్టాలని సూచించారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను సంబంధిత ప్రజాప్రతినిధులకు అందజేయాలని, వారిని భాగస్వామ్యులను చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశిస్తూ గుండాల మండలంలో ప్రోటోకాల్ నిబంధనలను పాటించకపోవడం పట్ల తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనరును ఆదేశించారు. ముఖ్యమైన రోడ్ల పనులు పూర్తి చేయాలని, వర్షాలు వస్తే పనులు చేపట్టడం కుదరని అన్నారు. 18 కోట్లతో చేపట్టే వడపర్తి, మర్యాల, చీకటిమామిడి రోడ్ల పనులు సంబంధించి వారం రోజుల్లో టెండర్లు పనులు పూర్తవుతాయని, పనులు వెంటనే చేపడతామని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయం, ఉద్యానవనం, ఆర్‌డబ్ల్యూ, ఎస్, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, ఎక్సైజ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. గ్రామాలలో, మండలాలలో అధికారులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ప్రజల ఇబ్బందులు, సమస్యలు తొలగించేందుకు కృషి చేయాలని చైర్మన్ తెలిపారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలలో 5 గ్యారెంటీల పథకాలను అమలు చేయడం జరిగిందని, అలాగే రైతు బీమా, రైతుబంధు పథకాల పట్ల రాష్ట్ర




ప్రభుత్వం అందిరికీ లబ్ధిచేకూరుస్తుందని, రైతులందరికీ రైతు భరోసా కల్పించడం జరుగుతుందని, మనకు పఠిష్టమైన రాష్ట్ర ప్రభుత్వం ఉందని, అందరికీ మేలు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి పనులకు 3 కోట్లు మాత్రమే ఇచ్చిందని, కానీ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి అభివృద్ధి పనుల కోసం పది కోట్లు మంజూరు చేసిందని, ఇందులో 2 కోట్లు త్రాగునీటికి వెచ్చించడం జరుగుతుందని, అవసరమైతే ఇంకొక కోటి వెచ్చిస్తామని, త్రాగునీటి ఇబ్బందులను క్షేత్రస్థాయిలో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. రహీంఖాన్ పేట మోత్కూర్ రోడ్డును 3 నెలల్లో పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని రోడ్లు భవనాల శాఖ ఇంజనీరు శంకరయ్యకు సూచించారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమంలో మహాలక్ష్మి క్రింద రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్లు ఉచితం పథకాలకు సంబంధించి గత డిసెంబరు మాసంలో స్పెషల్ డ్రైవ్ పెట్టి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని కంప్యూటరైజేషన్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మండల అభివృద్ధి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేస్తూ ఆధార్ కార్డు, గ్యాస్ కంపెనీ నెంబరు, రేషన్ కార్డు నెంబర్, ఎలక్ట్రిసిటీ సర్వీసు నెంబరు తదితర వివరాలు అందించని వారు కార్యాలయ పనివేళ్లల్లో హెల్ప్ డెస్క్‌లో కంప్యూటర్ ఆపరేటర్లకు అందించాలని, వారు వివరాలను పరిశీలించి తిరిగి సరిగా నమోదు చేస్తారని, స్పెషల్ డ్రైవ్‌లో దరఖాస్తులు అందించని వారి కోసం దరఖాస్తు ఫారములు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, ప్రతి నాలుగు నెలలకొసారి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జడ్పిటిసి, ఎంపీపీ సభ్యులు సమస్యలను తెలియజేస్తూ తీసుకోవాల్సిన సలహాలు అందించారు. రైతు బీమా పథకం గురించి తెలియని రైతులు చాలా మంది ఉన్నారని, ప్రతి ఒక్క రైతుకు రైతుబీమా పథకం గురించి తెలియచెప్పాలని, క్షేత్రస్థాయిలో ఎఈఓల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అర్హులైన ప్రతి రైతును రైతు బీమా పథకంలో నమోదు చేయాలని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా మంచినీటి సరఫరా సక్రమంగా జరగాలని, వేసవి దృష్ట్యా క్షేత్రస్థాయిలో పైప్ లైన్‌ల లీకేజీలను అరికట్టాలని, అవసరమైతే అదనపు బడ్జెట్ పొందాలని, గ్రామాలు, అర్బన్ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు. పంచాయతీ రాజ్ రోడ్లను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా చేయాలని, అక్రమ మద్యం, నాటు సారా తయారీని అరికట్టాలని, యువత చెడు మార్గం పట్టకుండా పఠిష్ట నిఘాతో గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించేలా కార్యాచరణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బికూ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, జడ్పిటీసీలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు





**ప్రభాతవార్త, సూర్యాపేట:** జిల్లాలలో ప్రజాపాలన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని విద్యుత్ శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి అన్నారు. వ ం ం గ ల వా ం ం హైదరాబాద్ సెక్రటేరియట్ నుండి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ ఇతర శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తుల పరిశీలనపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను మండలాల్లో, మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్‌రావు వెబెక్స్ ద్వారా అన్ని మండలాల ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్లతో జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు గృహ జ్యోతి, మహాలక్ష్మి పదాకాలు అందే విదంగా కృషి చేయాలని సూచించారు. ఈ కన్ఫరెన్సులో జెడ్‌పిసిఈఓ అప్పారావు, డిఎస్ఓ మోహన్‌రావు, డీఏఓ శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డీటీడీఓ శంకర్, డీడబ్ల్యూఓ వెంకట రమణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.